
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 24 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# అప్రమత్తం ఉండాలి




- కుండపోత వర్షం.. ప్రాణం నష్టం లేకుండా చూడాలి
- ప్రభావిత జిల్లాలకు అత్యవసర నిధులు మంజూరు
- దుబాయ్ నుంచి సీఎం చంద్రబాబు మంత్రులు, కలెక్టర్లతో సమీక్ష
- రాష్ట్రంలో ఎటు వంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు

**అమరావతి**

బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడన ప్రభావంతో రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం అయింది. రాష్ట్రంలో ఎటు వంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాలు పలువురు మంత్రులు వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కడప, తిరుపతి జిల్లాల పరిస్థితిపై సంబందిత జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమీక్షలు నిర్వహించి అప్రమత్తం చేయడం జరిగింది. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయ్ నుంచి అధికారులతో - మిగతా3లో



## క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్‌కి
# సహకారం ఇవ్వండి

- నైపుణ్యాభివృద్ధిలో ఏపీ ప్రభుత్వంలోభాగస్వామ్యం వహించండి
- యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్‌ను సందర్శించిన సందర్భంగా మంత్రి లోకేష్

**ఆస్ట్రేలియా**

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం (యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్) ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్మా జాన్స్టన్, డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (గ్లోబల్, కల్చర్ అండ్ ఎంగేజ్ మెంట్) ప్రొఫెసర్ మైఖేల్ వెస్లీ, డీన్ ఆఫ్ ఆర్ట్స్ ప్రొఫెసర్ జెన్నీఫర్ బాలింట్, డీన్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ మారెక్ టెసార్, డీన్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ ఐటీ ప్రొఫెసర్ అంపలవనపిళ్లై (థాస్) నిర్మలథాస్, డీన్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ - మిగతా3లో



## డేంజర్ జోన్‌లో
# ఢిల్లీ ప్రజలు

- రోజుకి 9 సిగరెట్లు తాగినంత వాయు కాలుష్యం..
- క్లౌడ్ సీడింగ్ ద్వారా కృత్రిమ వర్షాలు కురిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు
- ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు క్యాన్సర్ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు



# వికాసానికి, వినాశనానికి మధ్య పోరు

- తాను పట్నాలోనే పుట్టా.. బిహార్‌లోనే 20 ఏళ్లు గడిపా
- ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసు
- యువతకు ఉపాధి కల్పిస్తా.. వలసలను అడ్డుకుంటా
- కేంద్ర మంత్రి నడ్డా



# బీహార్ 'గేమ్ ప్లాన్' లుకలుకలకు ఫుల్‌స్టాప్!

- మహాఘట్ బంధన్‌లో సీట్ల పంపకాలపై ఇప్పటికీ ఓ స్పష్టత కొరవడిన సంగతి తెలిసిందే
- లెక్క తేలకపోవడంతో ఎవరికివారే అభ్యర్థులను ప్రకటించుకుని నామినేషన్లు దాఖలు చేయించారు
- భాగస్వామ్య పార్టీల కీలక నేతలతో సమావేశమై సీటు పంపకాలపై నెలకొన్న సందిగ్ధాన్ని తొలగించినట్లు తెలుస్తోంది.



## తీరంలో అత్యంత వేగంగా
# అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానం

రాష్ట్ర అభివృద్ధికి తీసుకుంటున్న వినూత్న పథకాలపై నివేదిక ఇవ్వండి

సీఎస్ విజయానంద్‌తోనీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం

దేశ తూర్పు తీరంలో అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందుంది

## క్రెడిట్ చోరీలో చంద్రబాబు పీక్..
# పర్ఫార్మెన్స్ వీక్

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, అదానీ, కేంద్ర ప్రభుత్వం, సింగపూర్ ప్రభుత్వాల సమిష్టి కృషి ఇది
- 2023లోనే డాటా సెంటర్‌కు శంకుస్థాపన కూడా చేశాం
- రాష్ట్రాన్ని యాడ్ ఏజెన్సీలా నడిపిస్తున్నారు
- వారం, పదిరోజులుగా దీని గురించి ఆశ్చర్యం కలిగించే వార్తలు వింటున్నాం
- రాష్ట్రంలో పాలనను బాబు గాలికి ఎగిరిపోయింది
- ఏదో యాడ్ ఏజెన్సీ నడిపిస్తున్నట్లుగా కనిపిస్తోంది




**తాడేపల్లి**

వైఎస్సార్‌సీపీ వేసిన బీజానికి కొనసాగింపే విశాఖ గూగుల్ డాటా సెంటర్ అని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ క్లారిటీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, అదానీ, కేంద్ర ప్రభుత్వం, సింగపూర్ ప్రభుత్వాల సమిష్టి కృషి ఇది అని చెప్పుకొచ్చారు. 2023లోనే డాటా సెంటర్‌కు శంకుస్థాపన కూడా చేశామని వెల్లడించారు. క్రెడిట్ చోరీలో చంద్రబాబు పీక్.. పర్ఫార్మెన్స్ వీక్ అని సెటైరికల్ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని యాడ్ ఏజెన్సీలా నడిపిస్తున్నారు అని ఘాటు విమర్శలు చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..'గూగుల్ డాటా సెంటర్ గురించి మాట్లాడుకుందాం. వారం, పదిరోజులుగా దీని గురించి ఆశ్చర్యం కలిగించే వార్తలు వింటున్నాం. రాష్ట్రంలో - మిగతా3లో

# పవన్ మార్క్.. అభివృద్ధిలో ముందడుగు

నవంబర్ 1వ తేదీ నుంచి అందుబాటులోకి డీడీఓ ఆఫీసులు


అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు

పంచాయతీల పాలన సంస్కరణలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందడుగు



**అమరావతి**

రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని, వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని రాష్ట్ర ఉప ముఖమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ గారు స్పష్టం చేశారు. నవంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి అధికారులు (డి.డి.ఓ.) కార్యాలయాలు ప్రారంభించాలని ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రివర్యులు సమావేశమయ్యారు. క్లస్టర్ విధానం రద్దు చేసి 13,351 - మిగతా3లో



# ట్రంప్ నుంచి తప్పించుకునేందుకే సదస్సుకు మోదీ దూరం

- 'చాలా రోజులుగా ఈ సదస్సు గురించి ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నాయి
- మోదీ దీనికోసం కౌలాలంపూర్ వెళ్తారా? లేదా? అని. ఇప్పుడు వెళ్లడం లేదని తేలిపోయింది
- మోదీ ఈ సదస్సుకు వెళ్లకపోవడానికి కారణం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా అక్కడ ఉండటమే

# మలేసియాలో ట్రంప్ - మోదీ భేటీ లేనట్లే

- ఆసియాన్ సదస్సులో వర్చువల్‌గా పాల్గొననున్న ప్రధాని
- అక్టోబరు 26 నుంచి 28 వరకు జరగనున్న ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకావడం లేదు
- ఈ సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా అనేక దేశాల నాయకులు హాజరుకానున్నారు
- ప్రధాని మోదీ గైర్హాజరు నేపథ్యంలో ట్రంప్ - మోదీ భేటీ ఈసారి కూడా లేనట్లే



# డేంజర్ జోన్‌లో ఢిల్లీ ప్రజలు

**న్యూఢిల్లీ:** ఢిల్లీలో ప్రమాదకర స్థాయి వాయు కాలుష్యం కొనసాగుతోంది. దీపావళి తర్వాత రోజురోజుకీ గాలి నాణ్యత పడిపోతోంది. తాజాగా ఢిల్లీ ఆనంద్ విహార్ ప్రాంతంలో ప్రమాదకర స్థాయికి 429 పాయింట్లకు కాలుష్యం చేరింది. క్లౌడ్ సీడింగ్ ద్వారా కృత్రిమ వర్షాలు కురిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు క్యాన్సర్ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇక, కాలుష్య కారక గాలి పీల్చడం వల్ల ఢిల్లీలో సగటున ప్రతి మనిషి రోజుకి 9 సిగరెట్లు తాగినట్లు అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. వారానికి 63 సిగరెట్లు, నెలకి 270 సిగరెట్లు తాగుతున్నట్లు వెల్లడించారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు క్యాన్సర్ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు తెలిపారు. గత మూడు రోజులుగా తారాస్థాయికి వాయు కాలుష్యం చేరి దేశ రాజధాని గ్యాస్ ఛాంబర్‌గా మారిపోయింది. గాలి పీల్చుకునేందుకు ఢిల్లీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. మాస్క్ తప్పనిసరిగా ధరించాలని, అనవసరంగా బయట తిరగవద్దని వైద్యుల సూచనలు చేశారు. ఎయిర్ ప్యూరిఫైయర్ తప్పనిసరిగా వినియోగించాలన్నారు. కాగా, దీపావళి, పంట వ్యర్థాలు కాల్చివేత వల్ల వాయు కాలుష్యం భారీగా పెరిగింది. ఇదిలా ఉండగా.. ఢిల్లీని చుట్టుముట్టిన వాయు కాలుష్యంపై బీజేపీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ ఎంపీ అభిషేక్ మనుసింఘ్వీ డిమాండ్ చేశారు. ఢిల్లీ వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయు కాలుష్యం కారణంగా ప్రజలు పడే ఇబ్బందులు అంతాఇంతా కాదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. " గత మూడ్రోజులుగా



దేశ రాజధానిలో గాలి మసిబారిపోయింది. దీనిని పీల్చిన ప్రజల ఊపిరితిత్తులు పొగచూరి నల్లగా మారుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వ జవాబుదారీతనం వీసమెత్తయినా కంటికి కనిపించట్లేదు. పండగల వేళ బీజేపీ నేతలు చేసే జ్ఞానబోధనలు ఎవరికీ అక్కర్లేదు. ప్రజలు హాయిగా స్వచ్ఛమైన గాలి పీల్చగలిగేలా చేస్తామంటూ బాధ్యత తీసుకునే బాధ్యతాయుత ప్రభుత్వం కావాలి. ఢిల్లీ పొరుగు రాష్ట్రాలు కాలుష్యంతో అతలాకుతలమవుతున్నా బీజేపీ చర్యలు తీసుకోకపోవడం దారుణం" అని మనుసింఘ్వీ తన సామాజిక మాధ్యమ 'ఎక్స్' ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాల ప్రకారం బుధవారం ఉదయం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వాయు నాణ్యత సూచీ(ఏక్యూఐ) 'చాలా అధ్వానం'గా నమోదైన నేపథ్యంలో మనుసింఘ్వీ స్పందించారు.

# మలేసియాలో ట్రంప్ - మోదీ భేటీ లేనట్లే..

మలేసియాలో ఈ నెల ఆసియాన్ సదస్సు జరగనున్న విషయం తెలిసిందే. కౌలాలంపూర్‌లో అక్టోబరు 26 నుంచి 28 వరకు జరగనున్న ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకావడం లేదు. ఈ విషయాన్ని ప్రధాని స్వయంగా ప్రకటించారు. ఈ సమ్మిట్‌లో వర్చువల్‌గా పాల్గొన నున్నట్లు తెలిపారు. ఆసియాన్-భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సదస్సు నేపథ్యంలో మలేషియాతోపాటూ కంబోడియాలో కూడా ప్రధాని పర్యటించాలని తొలుత భావించారు. అయితే, తాజాగా ఆయన ఈ సదస్సుకు వెళ్లకపోవడంతో.. కంబోడియా పర్యటన కూడా వాయిదా పడింది. ఈ సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా అనేక దేశాల నాయకులు హాజరుకానున్నారు. ప్రధాని మోదీ గైర్హాజరు నేపథ్యంలో ట్రంప్ - మోదీ భేటీ ఈసారి కూడా లేనట్లే. ఈ ఆసియాన్‌లో మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్ వంటి 10 దేశాలు సభ్యదేశాలుగా ఉన్నాయి. ఈ సమ్మిట్‌లో ప్రధాని మోదీకి బదులు విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలుస్తోంది.



# ట్రంప్ కొత్త వ్యూహం..
# అతిపెద్ద రష్యా చమురు సంస్థలపై అమెరికా ఆంక్షలు!

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు కంపెనీలైన రోస్‌నెఫ్ట్, లుకోయిల్ పై ఈ ఆంక్షలు విధించారు రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌ల భేటీ వాయిదా పడిన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది. యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ ఆఫీస్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి ప్రక్రియపై రష్యాకు నిబద్ధత లేకపోవడం వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు తెలిపింది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థికవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వ్యాఖ్యానించింది. శాశ్వత శాంతి పూర్తిగా రష్యా చర్చలు జరపడానికి రావడంపై ఆధారపడి ఉందని వెల్లడించింది. ట్రంప్ మాట్లాడుతూ.. ఇవి అపారమైన ఆంక్షలన్నారు. అయితే, ఇవి ఎక్కువకాలం ఉండవని, ఈలోపు యుద్ధ సమస్య పరిష్కారమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ చర్యకు ఇదే సరైన సమయం అని తాను భావిస్తున్నట్లు కూడా తెలిపారు. ఈ ఆంక్షలతో యుద్ధం కారణంగా జరుగుతున్న హత్యలను ఆపడంతో పాటు తక్షణ కాల్పుల విరమణకు సమయం ఆసన్నమైందని ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. అమెరికా మిత్ర దేశాలు తమతో కలవాలని, ఆంక్షలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ట్రెజరీ ప్రకారం.. ఈ చర్య రష్యా తన సైనిక కార్యకలాపాలకు నిధులు సమకూర్చే సామర్థ్యం తగ్గుతుంది. దీంతో పాటు దాని




చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థ బలహీన పడుతుంది. ఇక, ఈయూ కూడా రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు గాను 19 ఆంక్షల ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. రష్యా ఎల్ఎన్‌జీపై నిషేధం విధించడం కూడా ఇందులో ఉంది.

ఇదిలాఉండగా.. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేసే విషయంపై ట్రంప్ మరోసారి మాట్లాడారు. ఈ ఏడాది చివరి నాటికి భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను భారీగా తగ్గిస్తుందన్నారు. తగ్గింపు క్రమంగా ఉంటుందని, ఇది మంచి చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు భారత్ నుంచి తనకు హామీ వచ్చిందని కూడా తెలిపారు. ఈ విషయంపై ట్రంప్ గత కొన్ని రోజులుగా సొంత ప్రకటనలు చేస్తూ వస్తుండగా.. భారత్ వాటిని ఖండిస్తుంది. అయినా, అగ్రరాజ్యం అధ్యక్షుడు మళ్లీ మళ్లీ ఇలాంటి ప్రకటనలే చేయడం గమనార్హం.

# హైదరాబాదీని రక్షించే ప్రయత్నాల్లో కేంద్రం

ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం రష్యా వెళ్లిన భారతీయులు.. బలవంతంగా సైన్యంలో చేరి ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొంటున్న సంగతి తెలిసిందే. అలా హైదరాబాద్ (తెలంగాణ)కు చెందిన ఓ వ్యక్తి చిక్కుకుపోగా.. అతన్ని రక్షించాలంటూ భాదిత కుటుంబం కేంద్రాన్ని ఆశ్రయించింది. దీంతో కేంద్రం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. హైదరాబాద్‌కు చెందిన మహమ్మద్ అహ్మద్(37) ఈ ఏడాది ఏప్రిల్‌లో రష్యాకు వెళ్లాడు. ఓ నిర్మాణ సంస్థలో భాగంగా పని ఉందంటూ ఏజెంట్ నమ్మబలికి అతన్ని అక్కడికి పంపించాడు. అయితే నెలపాటు అహ్మద్ ఏపని లేకుండా ఖాళీగా ఉన్నాడు. అడిగితే.. రేపో మాపో పని చెబుతామంటూ నిర్వాహకులు చెప్పసాగారు. ఈలోపు.. అహ్మద్‌లా ఇతర దేశాల నుంచి వచ్చిన మొత్తం 30 మందిని జమ చేసి ఉక్రెయిన్ సరిహద్దు ప్రాంతానికి తరలించారు. అక్కడ బలవంతంగా వాళ్లకు ఆయుధ శిక్షణ ఇప్పించి.. యుద్ధంలోకి దింపారు. వాహనంలో తరలిస్తున్న క్రమంలో ఇదే అదనుగా అహ్మద్ దూకి పారిపోయే ప్రయత్నం చేశాడు. ఆ ప్రయత్నంలో అతని కాలికి గాయం కావడంతో రష్యా సైన్యానికి చిక్కాడు. యుద్ధం చేయాల్సిందేనని, లేకుంటే తామే చంపేసి డ్రోన్ దాడుల్లో చనిపోయినట్లు చిత్రీకరిస్తామని బెదిరించారు. దీంతో గత్యంతరం లేక రష్యా తరఫున ఉక్రెయిన్ యుద్ధంలో అహ్మద్ పాల్గొంటున్నాడు. అయితే తన దగ్గర ఉన్న ఫోన్‌తో జరిగిందంతా ఓ సెల్ఫీ వీడియోగా తీసి భార్య అఫ్షా బేగంకు పంపాడు. అందులో.. తాను ఎదుర్కొన్న పరిస్థితులన్నీ వివరిం చాడు. నాతో పాటు ఉన్న 26 మంది మేం యుద్ధంలో పాల్గొనమని చెప్పాం. అందులో నలుగురు భారతీయులు ఉన్నారు. వాళ్లు నా మెడపై తుపాకీ పెట్టి.. యుద్ధం చేస్తావా? చస్తావా? అని బెదిరించారు. నా కాలికి గాయమైనా కనికరిం చకుండా హింసించారు. ఇప్పటికే 17 మంది మరణించారు. అందులో ఓ భారతీయుడు కూడా ఉన్నాడు. ఉద్యోగాల పేరిట బలవంతంగా ఈ నరకంలోకి మమ్మల్ని లాగారు. ఎట్టిపరిస్థితుల్లో మమ్మల్ని ఇక్కడకు పంపిన ఏజెంట్‌ను(ముంబైకి చెందిన కన్సల్టెన్సీ) వదలొద్దు అని అహ్మద్ ఆ వీడియోలో




చెప్పాడు. ఈ వీడియో ఆధారంగా అహ్మద్ భార్య అఫ్షా బేగం కేంద్ర విదేశాంగ శాఖకు ఓ లేఖ రాసింది. తన భర్త తమ కుటుంబానికి ఆధారమని, ఆయన్ని రక్షించాలని విదేశాంగ మంత్రి జై శంకర్‌ను ఉద్దేశిస్తూ వేడుకుంది. మరోవైపు.. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని సైతం కలిసి సాయం చేయాలని కోరింది. దీంతో.. ఆయన అహ్మద్‌ను వెనక్కి రప్పించాలంటూ కేంద్రానికి, రష్యాలోని భారత రాయబార కార్యాలయానికి విజ్ఞప్తి చేశారు. అహ్మద్ భార్య, హైదరాబాద్ ఎంపీ ఒవైసీ విజ్ఞప్తులతో కేంద్రం కదిలింది. అహ్మద్ గురించి వివరాలు సేకరించి విడిపించే ప్రయత్నం చేస్తామని మాస్కోలోని భారత రాయబార సిబ్బంది తడు మాము హామీ ఇచ్చారు. భారత విదేశాంగ శాఖ లెక్కల ప్రకారం.. రష్యా ఆర్మీలో 27 మంది భారతీయులు చిక్కుకుపోయారని, వారిని రక్షించే ప్రయత్నాలు చేస్తున్నామని, వాళ్ల కుటుంబాలతో నిరంతరంగా సంప్రదింపులు జరుపుతున్నామని చెబుతోంది.

## వికాసానికి, వినాశనానికి మధ్య పోరు



బిహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నజీవి పార్టీగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ.. రంగ్‌దారీ (దోపిడీ), జంగల్‌రాజ్ (ఆటవిక పాలన), దాదాగిరీ (దౌర్జన్యం)లకు ప్రతీక అని విమర్శించారు. బిహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. తాను పట్నాలోనే పుట్టానని, బిహార్‌లోనే 20 ఏళ్లు గడిపానని.. ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీ యాదవ్ ఇచ్చిన హామీలు.. 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్జేడీ ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నాయన్నారు. మాజీ గ్యాంగ్‌స్టర్ షహబుద్దీన్ తనయుడు ఒసామాకు రఘునాథ్‌పుర్ నుంచి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. బిహార్ విషయంలో ఆ పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో ఇది తేటతెల్లం చేస్తోందన్నారు. తేజస్వీ యాదవ్ ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని భాజపా ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. "2.6 కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని తేజస్వీ చెబుతున్నారు. దీనికి రూ.12 లక్షల కోట్లు అవసరం అవుతాయి. రాష్ట్ర మొత్తం బడ్జెట్ దాదాపు రూ.3 లక్షల కోట్లు. మరి ఎక్కడి నుంచి ఉద్యోగాలు కల్పిస్తారు?" అని ఓ మీడియా సమావేశంలో ప్రశ్నించారు. ఓటర్లకు ఆర్జేడీ తప్పుడు వాగ్దానాలు ఇస్తోందని, ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు విశ్వసించరని చెప్పారు.

## బీహార్ 'గేమ్ ప్లాన్'
## లుకలుకలకు ఫుల్‌స్టాప్!



బీహార్‌లో గ్రాండ్ అలయన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించేందుకు అంగీకారం తెలిపింది. సీనియర్ నేత అశోక్ గెహ్లాత్ చొరవతో కూటమి పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు కథనాలు వెలువడుతున్నాయి. మహాఘట్ బంధన్‌లో సీట్ల పంపకాలపై ఇప్పటికీ ఓ స్పష్టత కొరవడిన సంగతి తెలిసిందే. లెక్క తేలకపోవడంతో ఎవరికివారే అభ్యర్థులను ప్రకటించుకుని నామినేషన్లు దాఖలు చేయించారు. ఈ క్రమంలో పలు స్థానాల్లో మిత్రపక్షాల అభ్యర్థుల మధ్యే పోటీ నెలకొంది. అయితే దీనిని 'ఫ్రెండ్లీ పోటీ'గా అభివర్ణించుకున్న ఆర్జేడీ-కాంగ్రెస్‌లు.. మరో పక్క ఢిల్లీ పెద్దలతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాత్, మాజీ ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేష్ బఘేల్ ప్రాట్నాలో నిన్నంతా బిజీబిజీగా గడిపారు. భాగస్వామ్య పార్టీల కీలక నేతలతో సమావేశమై సీటు పంపకాలపై నెలకొన్న సందిగ్ధాన్ని తొలగించినట్లు తెలుస్తోంది. మొత్తంగా 8 స్థానాల్లో పోటీ స్నేహపూర్వకంగా ఉండాలని నిర్ణయించుకు న్నారని, మరీ ముఖ్యంగా తేజస్వి యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించేందుకు కాంగ్రెస్ అంగీకరించినట్లు జాతీయ మీడియా సంస్థలు కథనాలు ఇచ్చాయి. కాంగ్రెస్ ఎంపీ అఖిలేష్ సింగ్ ఇప్పటికే ఈ విషయాన్ని ధృవీకరించారు. నేత దీపంకర్ భట్టాచార్య త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడుతుందని అన్నారు.

## ట్రంప్ నుంచి తప్పించుకునేందుకే
## సదస్సుకు మోదీ దూరం



మలేసియాలో జరగనున్న ఆసియాన్ సమ్మిట్‌కు ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకావడం లేదనే సంగతి తెలిసిందే. దీంతో మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి తప్పించుకునేందుకే ఆయన ఈ సమావేశానికి వెళ్లడం లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'చాలా రోజులుగా ఈ సదస్సు గురించి ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నాయి. మోదీ దీనికోసం కౌలాలంపూర్ వెళ్తారా? లేదా? అని. ఇప్పుడు వెళ్లడం లేదని తేలిపోయింది. అంటే ప్రపంచ నాయకులను ఆలింగనం చేసుకొని ఫొటో తీసుకోవడంతో పాటు తనని తాను విశ్వగురువుగా చాటుకొనే అవకాశం కోల్పోయారు. మోదీ ఈ సదస్సుకు వెళ్లకపోవడానికి కారణం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా అక్కడ ఉండటమే. కొన్ని వారాల క్రితం ఈజిప్టులో జరిగిన గాజా శాంతి సమావేశానికి కూడా మన ప్రధాని హాజరుకాలేదు. ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించిన కారణంగా.. ఆయనపై ప్రశంసలు కురిపిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. కానీ, ట్రంప్ ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపానని 53 సార్లు.. రష్యా చమురును భారత్ కొనుగోలు నిలిపివేసిందని ఐదుసార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో కలవకుండా మోదీ జాగ్రత్త పడుతున్నారు' అని విమర్శించారు. మలేసియాలో ఈనెల 26 నుంచి 28 వరకు ఆసియాన్ సదస్సు జరగనుంది. దీనికి ట్రంప్‌తో సహా ప్రపంచ నాయకులు హాజరుకానున్నారు. ఇందులో మోదీ వర్చువల్‌గా పాల్గొననున్నారు. విదేశాంగ మంత్రి జై శంకర్ అక్కడ భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు.

# క్రెడిట్ చోరీలో చంద్రబాబు పీక్.. పర్ఫార్మెన్స్ వీక్

-మొదటిపేజీ తరువాయి

పాలనను బాబు గాలికి ఎగిరిపోయింది. ఏదో యాడ్ ఏజెన్సీ నడిపిస్తున్నట్లుగా కనిపిస్తోంది. క్రెడిట్ చోరీలో చంద్రబాబు పీక్.. రాష్ట్ర పరిస్థితి వీక్. వేరే వాళ్లకి దక్కాల్సిన క్రెడిట్‌ను చోరీ చేయడంలో బాబు ఎప్పుడూ ముందుంటారు. ఏపీలో 2020లో కరోనా టైంలోనే అదానీ డాటా సెంటర్ ఒప్పందానికి బీజం వేశాం. 2023 మే 3న.. ఆ తర్వాత డాటా సెంటర్‌కు శంకుస్థాపన కూడా చేశాం. సింగపూర్ నుంచి సబ్‌సీ కేబుల్ తీసుకొచ్చే ప్రయత్నం చేశాం. దీనికి కొనసాగింపుగానే గూగుల్ డాటా సెంటర్ వచ్చింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, అదానీ, కేంద్ర ప్రభుత్వం, సింగపూర్ ప్రభుత్వాల సమిష్టి కృషి ఇది. వైఎస్సార్‌సీపీ వేసిన బీజానికి కొనసాగింపే విశాఖ గూగుట్ డాటా సెంటర్ ఇది. వేరేవాళ్లకి క్రెడిట్ ఇవ్వడం చంద్రబాబుకి ఇష్టం ఉండదు.. అందుకే కొన్ని విషయాలు దాస్తున్నారు. అదానీ ప్రాజెక్టు విస్తరణే ఈ గూగుల్ డాటా సెంటర్. వైజాగ్‌లో అదానీ ఇన్‌ఫ్రాకు చెందిన కంపెనీలే గూగుట్ డాటా సెంటర్‌ని నిర్మిస్తున్నాయి. చంద్రబాబు మాటలు కోటలు దాటుతున్నాయని అన్నారు.

**అదానీ గూగుల్ మధ్య వ్యాపార సంబంధాలు..**

ప్రపంచంలోనే అతిపెద్ద గూగుల్ డాటా సెంటర్ వైజాగ్‌కి రాబోతోంది. వైఎస్సార్‌సీపీ వేసిన విత్తనమే ఇది. వేరేవాళ్లకి క్రెడిట్ ఇవ్వడం చంద్రబాబుకి ఇష్టం ఉండదు.. అందుకే కొన్ని విషయాలు దాస్తున్నారు. అదానీ గూగుల్ మధ్య వ్యాపార సంబంధాలున్నాయ్. అదానీ ప్రాజెక్టు విస్తరణే ఈ గూగుల్ డాటా సెంటర్. అదానీ ఇందులో రూ.87 వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నారు. వైజాగ్‌లో అదానీ ఇన్‌ఫ్రాకు చెందిన కంపెనీలే గూగుట్ డాటా సెంటర్‌ని నిర్మిస్తున్నాయి. ఇందుకు



సంబంధించి.. ఐటీ సెక్రటరీ భాస్కర్‌కు గూగుల్ ప్రతినిధి లేఖ కూడా రాశారు. చంద్రబాబు కనీసం అదానీకి కృతజ్ఞతలు కూడా చెప్పలేదు. వైఎస్సార్‌సీపీకి ఆ ఘనత దక్కుతుందనే.. బాబు ఆ పని చేయడం లేదు' అని తెలిపారు.

గూగుల్ డేటా సెంటర్‌ను నిర్మించేది అదానీనే. జగన్ సర్కార్ వల్లే డేటా సెంటర్ వచ్చిందని చెప్పలేకపోయారు.క్రెడిట్ ఇవ్వడం చంద్రబాబుకు ఇష్టం లేదు. బాబును చూసి గూగుల్ వచ్చినట్టుగా బిల్డప్ ఇస్తున్నారు. డేటా సెంటర్‌తో ఉద్యోగాలు పెద్దగా రావు. కానీ, ఎకో సిస్టమ్ బిల్డు అవుతుంది. భవిష్యత్‌లో పెద్ద మార్పులకు డేటా సెంటర్ కీలకం. డేటా సెంటర్‌తో పెద్దగా ఉద్యోగాలు రావు కాబట్టి.. ఐటీ పార్క్, రిక్రియేషన్, స్కిల్ సెంటర్ పెట్టాలని ఆలోచన చేశాం. 25వేల మందికి ఉద్యోగాలు కూడా ఇవ్వాలని ఒప్పందం కూడా చేశాం. ఎఫిషియన్సీలో చంద్రబాబు వీక్.. క్రెడిట్ చోరీలో పీక్' అని సెటైర్లు వేశారు.

హైదరాబాద్ అభివృద్ధిలో బాబుకు సంబంధమే లేదు: వైఎస్ జగన్

హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబుకు అసలు సంబంధమే లేదన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. హైదరాబాద్ అంతా తానే కట్టినట్టు బాబు బిల్డప్ ఇస్తారని ఎద్దేవా చేశారు. వైఎస్సార్ వచ్చాక హైదరాబాద్ రాత మారిపోయిందని తెలిపారు. క్రెడిట్ ఇవ్వకపోవడమన్నది బాబు దుర్మార్గపు నైజం అంటూ ఘాటు విమర్శలు చేశారు. 'హైదరాబాద్ సైబర్ టవర్స్ విషయంలోనూ చంద్రబాబు ఇలాగే చేశారు. దాని పేరే హైటెక్ సిటీ. ఆరు ఎకరాల్లో హైటెక్ సిటీకి పునాది వేసింది నేదురుమల్లి జనార్దన్. కానీ, చంద్రబాబు ఆ విషయాన్ని ఏనాడూ చెప్పుకోరు. హైదరాబాద్ అంతా తానే కట్టినట్టు బాబు బిల్డప్ ఇస్తారు. 2004, 2009లో వైఎస్సార్ విజయం సాధించారు. 20 ఏళ్ల పాటు బాబుకు, హైదరాబాద్‌కు సంబంధమే లేదు. కానీ, ఈ మధ్య జరిగిన అభివృద్ధి అంతా నాదే అని చంద్రబాబు అంటారు. 2004లో వైఎ?స్సార్ ఓఆర్ఆర్ ఫేజ్-1 ప్రారంభించారు. వైఎస్సార్ వచ్చాక హైదరాబాద్ రాత మారిపోయింది. ఆ తర్వాత ఆ అభివృద్ధి అలా కొనసాగింది. పీవీ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించింది వైఎస్సారే. మహానేత వైఎస్సార్ హయాంలోనే జీఎంఆర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నిర్మాణం. బాబు దిగిపోయే నాటికి ఐటీ ఎక్స్‌పోర్ట్స్ 5650 కోట్లు. అదే వైఎస్సార్ వచ్చాక 2008-09 ఐటీ ఎగుమతులు 32509 కోట్లకు చేరింది. 2013-14లో ఐటీ ఎగుమతులు 57000 కోట్లుగా ఉంది. కేసీఆర్ కూడా గొప్ప పరిపాలన అందించారు. కేసీఆర్ రెండుసార్లు సీఎం చేశారు.. అప్పుడూ డెవలప్‌మెంట్ జరిగింది. కానీ, ఈ క్రెడిట్ అంతా నాదేనని బాబు చెప్పుకుంటారు. క్రెడిట్ ఇవ్వకపోవడమన్నది బాబు దుర్మార్గపు నైజం' అని విమర్శలు చేశారు.

# తీరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానం

**అమరావతి :** పూర్వోదయ పథకం, విశాఖపట్నం గ్రోత్ హబ్ పై గురువారం ఎపి సచివాలయంలో నీతి ఆయోగ్ సిఇఓ బి విఆర్ సుబ్రహ్మణ్యం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో సమావేశమై చర్చించారు. ఈసందర్భంగా నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశ తూర్పు తీరంలో అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రపదేశ్ ముందుందని పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివద్ధికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పలు ఓడరేవులు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఒక కంటైనర్ మెగాపోర్టు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు.అదే విధంగా రానున్న చీఫ్ సెక్రటరీల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివద్ధికి తీసుకుంటున్న వినూత్న పథకాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా తగిన నివేదికను సిద్ధం చేసుకోవాలని సిఎస్ విజయానంద్ కు ఆయన సూచించారు.అనంతరం విశాఖపట్నం,అమరావతి,తిరుపతి గ్రోత్ కారిడార్ల ఏర్పాటు తద్వారా జరిగే అభివద్ధి ప్రయోజనాలపై ఆయన చర్చించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విశాఖపట్నం గ్రోత్ హబ్ పనులు వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఒక అధికారిని ఇన్చార్జిగా నియమించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులను వేగవతంగా ముందుకు తీసుకువెళ్ళడం తోపాటు అనేక నూతన ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా ప్రభుత్వం పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తోందని వివరించారు.కేంద్రం నుండి వివిధ ప్రాజెక్టులు,పథకాలకు సకాలంలో తగిన నిధులు మంజూరు



అయ్యేలా కషి చేయడం జరుగుతోందని కేంద్రం నుండి తగిన నిధులు మంజూరు అయ్యేలా నీతి ఆయోగ్ సిఫార్సు చేయాలని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యంకు విజ్ణప్తి చేశారు. కాగా పూర్వోదయ అనేది దేశ తూర్పుతీరంలోని ఆంధ్రప్రదేశ్,ఒడిస్సా,పశ్చిమ బెంగాల్, ఝూర?ండ్,బీహార్ ఐదు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక వినూత్న పథకం.ఇది సాంస్కతిక వారసత్వం మరియు సహజ వనరులను ఉపయోగించుకోవడం,కొత్త మౌలిక సదుపాయాలను సష్టించడం,ఉపాధిని సష్టించడం మరియు స్థిరమైన ఆర్థికవద్ధిని ప్రోత్సహించడం ద్వారా తూర్పు భారతదేశాన్ని జాతీయ పురోగతికి కీలకమైన చోదకంగా మార్చాలనే లక్ష్యంతో పూర్వోదయ పథకాన్ని చేపట్టడం జరిగింది. దీనిద్వారా పెద్దఎత్తున రహదారులు వంతెనలు, విమానాశ్రయాలు,విద్యుత్ ప్లాంట్లు వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం జరుగుతుం ది. ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపర చడానికి, పారిశ్రామికాభివద్ధికి మరింత దోహద చేస్తాయి. అంతేగాక పూర్వోదయ విద్యా మరియు నైపుణ్య%-%అభివద్ధి సంస్థలను బలోపేతం చేయడానికి ప్రాధాన్యత ఇస్తుంది.అర్హత కలిగిన శ్రామిక శక్తిని సిద్ధం చేయడానికి ఐఐటి ఇతర నైపుణ్య-శిక్షణా కేంద్రాల్లో సామర్థ్య విస్తరణ కూడా దోహద పడుతుంది. పూర్వోదయ పథకం వ్యవసాయం, అనుబంధ రంగాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు,ఉద్యోగ అవకాశా లు, నైపుణ్యాభివద్ధిని పెంపొందిస్తుంది.అంతేగాక పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు మద్దతు ఇవ్వడం తోపాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తూ వ్యవసాయం, మత్స్య సంపద వంటి రంగాల్లో విలువ జోడింపును ప్రోత్సహిస్తుంది. సమతుల్య ప్రాంతీయ అభివద్ధి సమ్మిళిత వద్ధిని ప్రోత్సహిస్తుంది మరియు భారతదేశం అంతటా ఆర్థిక అసమానతలను తగ్గిస్తుంది. మెరుగైన కనెక్టివిటీ మరియు పారిశ్రామిక సామర్థ్యం తూర్పు రాష్ట్రాలను ఎగుమతులు మరియు స్థిరమైన ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రాలుగా ఉంచుతాయి. ఈసమావేశంలో నీతి ఆయోగ్ అదనపు సీఈవో పార్ధసారధి రెడ్డి,రాష్ట్ర ఆర్దిక, ప్రణాళికల శాఖల ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్,ప్రణాళికాశాక జెఎస్ అనంత శంకర్,నైపుణ్యాభివద్ధి సంస్థ ఎండి జి.గణేశ్ కుమార్ పాల్గొన్నారు

# బయిటకు రా... కేడర్‌లో ఒక్కటే డిమాండ్

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కువ సమయం బెంగళూరులోనే ఉంటున్నారు. ఇప్పటికే 2024 ఎన్నికల్లో ఓటమి పాలయి దాదాపు రెండేళ్లకు దగ్గరపడుతుంది. ఇప్పటి కైనా బెంగళూరు వదిలి తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో నేతలకు, ముఖ్యమైన కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్న డిమాండ్ ఎక్కువగా వినపడుతుంది. నెలలో ఇరవై నాలుగు రోజులు బెంగళూరులోనే జగన్ ఉంటున్నారు. కేవలం ఆరు రోజులు మాత్రమే తాడేపల్లికి వస్తున్నారు. అదీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకో.. నేతలతో సమావేశమవ్వ డానికో ఆయన వస్తున్నారు. కానీ ఇకపై లాభం లేదని, ఇప్పటికే సమయం మించి పోయిందని, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదవుతున్నాయని, నేతలు కూడా బయటకు ఇంకా రావడం లేదని, దీనికి ప్రధాన కారణం జగన్ ఇక్కడ ఉండకపోవడమేనన్న అభిప్రాయం కార్యకర్తల్లో బలంగా కనిపిస్తుంది.. కానీ రాయలసీమలో అతి తక్కువ సార్లు మాత్రమే జగన్ పర్యటించారు. నిజానికి ఓటు బ్యాంకు, వైసీపీకి పట్టున్న రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు. రాయలసీమలో వైసీపీ నేతల మధ్య సఖ్యత కొరవడింది. ఇప్పటి నుంచే సీట్ల కోసం కొందరు ప్రయత్నిస్తున్నారు. మరికొందరు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పటిష్టమైన క్యాడర్ ఉన్న రాయలసీమను అలా వదిలేస్తే రానున్న కాలంలో ఎలా అన్న ప్రశ్న వినపడుతుంది. జగన్ మాత్రం ఇంకా టైముందని




చెబుతున్నారు. కానీ అప్పటికి నష్టం తీవ్రత మరింత పెరిగే అవకాశముందన్న ఆందోళన పార్టీ నేతల్లో కనిపిస్తుంది. క్షేత్ర స్థాయిలో నాయకత్వం... నిజానికి ఇప్పటి వరకూ పార్టీకి క్షేత్రస్థాయిలో సరైన నాయకత్వం లేదన్నది వాస్తవం. నియోజకవర్గాల్లో బూత్ లెవెల్ కమిటీలను నియమించాలని కొద్దిరోజుల క్రితం జగన్ నేతలను ఆదేశించినప్పటికీ అవి కార్యరూపం దాల్చలేదు. చాలా నియోజకవర్గ ఇన్ ఛార్జుల విషయంలోనూ ఇంకా జగన్ నుంచి క్లారిటీ లేదు. గత ఎన్నికల్లో నియోజకవర్గాలను మార్చారు. అయితే అక్కడ గత ఎన్నికల్లో పోటీ చేసిన నేతలు వెళ్లడం లేదు. మరొకవైపు జోగి రమేష్ వంటి నేతలు తాము మైలవరంలో వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించుకుంటున్నారు. ఇలాంటి సమయంలో జగన్ బయటకు వస్తేనే తప్ప ఈ సమస్యలకు తెరపడదు. కానీ ఆయన బెంగళూరు వదిలి రాకపోవడంతో క్యాడర్ కు అదే బెంగ పట్టుకుందంటున్నారు.

## అప్రమత్తం ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కడప, తిరుపతి జిల్లాల పరిస్థితిపై సీఎస్ మరియు ఆర్టీజీ అధికారుల నుంచి సమాచారం సేకరించి, యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభావిత ప్రాంతాలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బందాలను పంపించాలని సూచిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కాలువలు మరియు చెరువుల గట్లు బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని ఆదేశించారు. అంతేకాక, అంటువ్యాధులు వ్యాపించకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కూడా ముఖ్యమంత్రి సూచించారు. ఎడతెరిపి లేని వర్షాల నేపథ్యంలో మంత్రి పి. నారాయణ మున్సిపల్ కమిషనర్లను అప్రమత్తం చేశారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ, వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కాకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత విజయవాడలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైందని తెలిపారు.

## క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్‌కి సహకారం ఇవ్వండి



-మొదటిపేజీ తరువాయి

మోయిరా ఓ'బ్రియన్ తదితర ఎగ్జిక్యూటివ్ లు లోకేష్ కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్వాంటమ్ పరిశోధనలు, ఉపాధ్యాయ శిక్షణపై వర్సిటీ ఉన్నతస్థాయి బందంతో మంత్రి లోకేష్ చర్చించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్మా జాన్సన్ మాట్లాడుతూ... 1853లో స్థాపితమైన మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం ఆస్ట్రేలియాలో అగ్రస్థానంలో ఉందని చెప్పారు. క్యూఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్ 2025లో అంతర్జాతీయంగా 13వ స్థానాన్ని సంపాదించిందని తెలిపారు. ప్రస్తుతం 55వేల మందికి పైగా విద్యార్థులు తమ యూనివర్సిటీలో చదువుతున్నారని అన్నారు. పరిశోధన, విద్యా నాణ్యత, సామాజిక భాగస్వామ్యం రంగాల్లో పేరొందిన తమ విశ్వవిద్యాలయం... ఆవిష్కరణలు, ప్రపంచ భాగస్వామ్యాలు, స్థిరత్వం, సామాజిక ప్రభావం వంటి అంశాలపై దష్టిసారించిందని తెలిపారు. మెల్‌బోర్న్ నగరంలో ఐదు క్యాంపస్ లతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాం. అంతర్జాతీయ సహకారంపై కేంద్రీకతమైన ప్రపంచ వ్యూహంతో తాము ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలతో కలిసి కత్రిమ మేధస్సు, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అధునాతన సాంకేతికలపై స్థిరమైన పద్ధతుల్లో నైపుణ్యాభివద్ధి కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్ కు సహకరించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రెన్యువబుల్ ఎనర్జీ, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో సంయుక్త పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేసి రాష్ట్రాభివద్ధి లక్ష్యాలను సాధించడంలో భాగస్వామ్యం వహించండి. స్థానిక సంస్థలను భాగస్వాములుగా చేసి డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్, టెలీ మెడిసిన్ ద్వారా ఆరోగ్య సేవలను మెరుగుపర్చేందుకు సహకారం అందించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## పవన్ మార్క్.. అభివృద్ధిలో ముందడుగు

-మొదటిపేజీ తరువాయి

గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లు చేయడం ద్వారా గ్రామీణులకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు తీసుకువచ్చామని ఉప ముఖ్యమంత్రివర్యులు చెప్పారు. పల్లెల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంచాయతీలు, గ్రామీణాభివద్ధికి నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు పంచాయతీలు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా సరికొత్త ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నిధులు సమకూర్చడంలోను, పాలనాపరమైన సంస్కరణల్లోనూ కూటమి ప్రభుత్వం ఎంతో సానుకూల దక్పథంతో ఉందనీ... ఆ ఫలితాలు ప్రజలకు చేర్చి పల్లెల అభివద్ధిలో ఉద్యోగులు క్రియాశీలక బాధ్యత తీసుకోవాలన్నారు. నిధుల వినియోగం, పాలన సంస్కరణల అమలుపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు సమీక్షలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. పల్లె పండగ 2.0 ద్వారా గ్రామాల్లో చేపట్టే అభివద్ధి కార్యక్రమాలపై పూర్తి ప్రణాళిక అందించాలని ఆదేశించారు.

## వర్మ షిఫ్టింగ్ తప్పదా

**కాకినాడ :** పిఠాపురం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ఎన్. వర్మ రాజకీయ ప్రస్థానం ఎటూ అర్థం కాకుండా ఉంది. జనసేనాని పవన్ కల్యాణ్ కోసం తన స్థానాన్ని త్యాగం చేసిన వర్మకు ఇచ్చే ప్రాధాన్యత ఇదేనా? అన్న ప్రశ్న వర్మ వర్గీయుల నుంచి వినపడుతుంది. పిఠాపురం నియోజకవర్గాన్ని పవన్ కల్యాణ్ దాదాపు ఫిక్స్



చేసుకున్నట్లే కనపడుతుంది. పిఠాపురం నియోజకవర్గాన్ని పవన్ వదలిపెట్టే అవకాశం ఎంత మాత్రం లేదు. ఎందుకంటే పవన్ తన అడ్డాగా నియోజకవర్గాన్ని మార్చుకుంటున్నారు. నిజానికి పవన్ కల్యాణ్ ఎన్నికయిన తర్వాత ఈ నియోజకవర్గానికి కొంత ఇమేజ్ ఏర్పడింది. అక్కడ భూముల ధరలు కూడా పెరిగాయి. అదేసమయంలో అక్కడ ఓటు బ్యాంకు కూడా పవన్ అక్కడే ఫిక్స్ అయ్యేలా చేసేటట్లే కనపడుతుంది. మరి మాజీ ఎమ్మెల్యే వర్మ పరిస్థితి ఏంటన్నది మాత్రం ఎటూ తేలకుండా ఉంది. వర్మ పిఠాపురం నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన నేత కావడంతో పాటు టీడీపీలో కూడా కీలకమైన నేత. 2024 ఎన్నికలకు ముందు పవన్ కల్యాణ్ కోసం త్యాగం చేసినందుకు వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని అప్పుడే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. కూటమి ధర్మంతో పాటు జగన్ ను ఓడించాలన్న లక్ష్యంతో వర్మ కూడా పవన్ కల్యాణ్ విజయానికి కృషి చేశారు. అంతవరకూ బాగానే ఉంది కానీ, కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మాత్రం పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ, జనసేన స్థానిక నేతల మధ్య మాత్రం సఖ్యత లేదు. టీడీపీ నేతలను కట్టడి చేశామని చెప్పినప్పటికీ వర్మకు ఎలాంటి పదవి రాకపోవడం కొంత అసంతృప్తి వర్మ అనుచరుల్లో ఉంది.ఇక ఇటీవల మంత్రి నారాయణ చేసిన వ్యాఖ్యలపై కూడా వర్మ అనుచరులు గరంగరంగా ఉన్నారట. నారాయణ తాను ఆ మాట అనలేదని సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వర్మను జీరో చేశామని టీడీపీ చెప్పడం వెనక ఇక భవిష్యత్ లో ఏ పదవి దక్కదని చెప్పకనే చెప్పినట్లయిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. వర్మకు అక్కడ ఎమ్మెల్సీ పదవో మరే పదవి ఇచ్చినా పిఠాపురం నియోజకవర్గంలో మరో పవర్ సెంటర్ ఏర్పడుతుందని, అప్పుడు పవన్ కల్యాణ్ కు, తమకు గ్యాప్ ఏర్పడే అవకాశముందని పార్టీ నాయకత్వం వర్మకు భవిష్యత్ లోనూ ఏ పదవి దక్కే అవకాశముండకపోవచ్చని అంటున్నారు. మొత్తం మీద ఈ టర్మ్ లో మాత్రం వర్మ మాజీ ఎమ్మెల్యేగానే మిగిలిపోక తప్పదంటున్నారు.

# నూతన ఉపాధ్యాయులకు ఐడీలు కేటాయించండి

**-ఖజానా కార్యాలయ ఉపసంచాలకులకు**
**యుటిఎఫ్ కడప జిల్లా శాఖ వినతి**



**బద్వేల్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** మెగా డీఎస్సీ ద్వారా జిల్లాలో ఎంపిక కాబడిన ఉపాధ్యాయులకు వెంటనే ట్రెజరీ ఐడీలు కేటాయించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు. గురువారం సాయంత్రం జిల్లా ఖజానా కార్యాలయంలో ఉపసంచాలకులు యమ్.యస్.వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా నూతనంగా ఉమ్మడి కడప జిల్లాలో 672 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని వారికి ట్రెజరీ ఐడి లు కేటాయించడంలో ఆలస్యం కావడం వలన జీతాలు పొందడానికి ఆలస్యమవుతున్నదని తెలిపారు. ఖజానా కార్యాలయం నుండి వేగవంతంగా ట్రెజరీ ఐడీలను కేటాయించవలసిందిగా యుటిఎఫ్ కడప జిల్లా శాఖ పక్షాన కోరడం జరిగింది. ఉప ఖజానా శాఖ అధికారి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ డీఈఓ కార్యాలయం నుండి ఎంపిక కాబడిన ఉపాధ్యాయుల జాబితా ఇంకా తమకు చేరలేదని చేరిన వెంటనే సబ్ ట్రెజరీలకు సమాచారం అందజేసి వేగవంతంగా ఐడీలు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఏజాస్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గోపీనాథ్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా కడప నగరం అతలాకుతలం పరామర్శించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి






**అక్టోబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కడప నగరంలో అకాల వర్షాల కారణంగా ఏఎస్ఆర్ కాలనీ, ఎన్ఎస్ఆర్ కాలనీ, ఆచారి కాలనీ వంటి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి తక్షణమే స్పందించి ప్రాంతాలను స్వయంగా సందర్శించారు. వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, ఆటోలో ప్రయాణిస్తూ లోతట్టు ప్రాంతాల పరిస్థితిని సమీక్షించారు. నీటమునిగిన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి, తక్షణ సహాయ చర్యలు చేపట్టారు. అనంతరం, నీటి నిల్వలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కాలువల శుభ్రత, డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాధవి గారు మాట్లాడుతూ, ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడం, వారి సురక్షిత జీవనానికి చర్యలు తీసుకోవడం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు మళ్లీ రాకుండా శాశ్వత చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పఠాన్ మన్సూర్ అలీ ఖాన్, డివిజన్ ఇన్‌చార్జ్‌లు శివారెడ్డి, పుల్లారెడ్డి, ఓబులేశు , సుబ్బరాయుడు, సమర వీరారెడ్డి, సుధాకర్, శివరామచారి, ధూపం రాజు, సుధాకర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సేవా నిరతికి ప్రతిరూపం



కెప్టెన్ లక్ష్మీ సెహగల్ (అక్టోబర్ 24, 1914... జూలై 23, 2012) ప్రముఖ సంఘ సేవకురాలు, రాజ్యసభ సభ్యురాలు. ఆమె భారత రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన తొలి మహిళ. ఆమె తండ్రి స్వామినాథన్ మద్రాసులో ప్రముఖ న్యాయవాది. ఆమె బ్రిటిష్ ఇండియాలోని మలబార్, మద్రాస్ ప్రెసిడెన్సీలో 1914 అక్టోబర్ 24న జన్మించారు. ఆమె తండ్రి స్వామి నాథన్, తల్లి అమ్ముకుట్టి/ అమ్ము. తల్లి ఎ.వి.అమ్ము కుట్టి సామాజిక సేవా కార్యకర్త. చిన్నతనం లోనే సెహగల్ విదేశీ వస్తు బహిష్కరణ, మద్య నిషేధం వంటి జాతీయ పోరాటాలలో పాల్గొన్నారు. 1938 లో మద్రాసు వైద్య కళాశాలలో ఎం.బి., బి.ఎస్. గైనకాలజీ పూర్తయిన తరువాత 1940లో సింగపూర్ వెళ్లడానికి ముందు చెన్నైలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌గా పని చేశారు. అక్కడ భారతీయ నిరుపేదల వాడలో వైద్యశాల స్థాపించి, స్థానికంగా ఉన్న భారతీయ కార్మికులకు సేవలందించారు. అక్కడ ఆమె ఉన్న సమయంలో, భారత జాతీయ సైన్యం సభ్యులను కలిసే అవకాశం లభించింది. భారత స్వాతంత్ర్య పోరాటంలో చురుకైన పాత్ర పోషించడం ప్రారంభించారు. ఆమె 1941లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయ యోధుడు రాష్ బెహారీ బోస్ ఏర్పాటు చేసిన ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్‌లో చేరారు. 1943 లో సుభాష్ చంద్రబోస్ సింగపూర్ వచ్చినప్పుడు భారత స్వాతంత్ర్యం కోసం పోరాడటానికి ఒక మహిళా రెజిమెంట్ ప్రారంభించడం గురించి మాట్లాడారు. ఆ సమయంలో లక్ష్మీ సెహగల్ సుభాష్ తో సమావేశ మయ్యారు. నేతాజీ నుండి 'రాణి ఆఫ్ ఝాన్సీ' రెజిమెంట్‌ను స్థాపించడానికి ఆదేశాన్ని పొందారు. ఆయన స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ ఆధ్వర్యంలోని ఝాన్సీ రెజిమెంట్ కు ప్రాతినిధ్యం వహించారు. అలా ఆమె కెప్టెన్ లక్ష్మిగా మారి సేవలు అందించారు. డాక్టర్‌గా వైద్య సేవలు కూడా అంద జేశారు. ఆమెను 1945 లో బ్రిటిష్ సైన్యం అరెస్టు చేసింది. 1946 వరకు బర్మాలో ఉంచింది. ఆ తర్వాత ఆమెను ఇండియన్ నేషనల్ ఆర్మీ ట్రయల్స్ జరుగుతున్న సమయం లోనే ఇండియాకు పంపించారు. లక్ష్మీ సెహగల్ 1947లో లాహోర్ కు చెందిన కర్నల్ ప్రేమ్ కుమార్ సెహగల్ ను లాహోర్‌లో వివాహం చేసుకొని కాన్పూర్ లో స్థిరపడి కాన్పూర్ ప్రజలకు వైద్య సేవలందించారు. స్వాతంత్ర్యా నంతరం ఆల్ ఇండియా డెమొక్రటిక్ ఉమెన్స్ అసోషియేషన్ (ఐద్వా) ఉపాధ్యక్షు రాలిగా వివిధ స్థాయిలలో సమాజ సేవకు అంకిత మయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, 1971లో లక్ష్మీ సెహగల్ కమ్యునిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్)... సిపిఎంలో చేరిన ఆమె జీవితాంతం వరకు క్రియాశీలక సభ్యురాలిగా కొనసాగారు. 1971లో, సీపీఎం పక్షాన లక్ష్మీ సెహగల్ రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. బంగ్లాదేశ్ సంక్షోభ సమయంలో, ఆమె బంగ్లాదేశ్ నుండి భారత దేశానికి వచ్చిన శరణార్థుల సంరక్షణలో సహాయ పడ్డారు. 1981లో ఏర్పాటైన ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుల్లో ఆమె కూడా ఒకరు. అక్టోబరు %శ్రీ%984లో, శ్రీమతి ఇందిరా గాంధీ హత్య నేపథ్యంలో నగరంలో సిక్కు వ్యతిరేక అల్లర్లు చెలరేగినప్పుడు, ఆమె సిక్కు కుటుంబాలకు రక్షణగా నిలిచారు. తన ఆసుపత్రి సమీపంలో ఉన్న దుకాణాలకు, దుకాణదారులకు హాని జరగనివ్వలేదు. 1984 లో, గ్యాస్ విషాదం తర్వాత ఆమె వైద్య బృందంతో భోపాల్‌కు వెళ్లి సేవలు అందించారు. 1998లో ఆమెకు పద్మ విభూషణ్ పురస్కారం ప్రదానం చేయబడింది. 2002 లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో ఎపిజే అబ్దుల్ కలాంకు వ్యతి రేకంగా వామపక్షాల మద్దతుతో వామపక్షాల అభ్యర్థిగా బరిలోకి దిగారు. అయితే కలాం ఎన్నికల్లో విజయం సాధించారు. సామ్యవాదం, సామ్రాజ్య వాద వ్యతిరేకత, సమానత్వం, లౌకికవాదం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత వంటి ఆదర్శాలకు ఆమె జీవితాంతం కట్టుబడి ఉన్నారు. 97 సంవత్సరాల వయసులో లక్ష్మీ సెహ్‌గల్ 2012, జూలై 23న కాన్పూర్‌లో మరణించారు. ఆమె మృతదేహాన్ని కాన్పూర్ మెడికల్ కాలేజీకి దానం చేశారు.

## రేపు మరో అల్ప పీడనం.. మరో మూడు, నాలుగు రోజుల వర్షాలు.




**అక్టోబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** దక్షిణ అండమాన్ సముద్రం మరియు దాని పరిసర ప్రాంతాలలో ఆగ్నేయ బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి సగటు 5.8 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీని ప్రభావంతో ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలో రేపు (అక్టోబర్ 24, 2025) మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఇది తదుపరి 24 గంటల్లో పశ్చిమ–ఉత్తర పశ్చిమ దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రంలో విస్తృతంగా వర్షాలు పడుతుందన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరో 3-4 రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది..

## వై యస్ షర్మిల రెడ్డి తో పార్టీ బలోపేతం గురించి చర్చించిన ఎన్ డి విజయ జ్యోతి



**బద్వేల్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** గురువారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో వైయస్ షర్మిల రెడ్డి గారితో కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతి స్థానంలో పోటీ చేయించి గెలుపొందే విధంగా పనిచేయాలని అంతేకాకుండా ఓట్ చోరి కార్యక్రమం గురించి ప్రజలకు వివరించి ముందుకు సాగాలని తెలిపారు కార్యక్రమంలో పులివెందల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి , కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్,జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శివ మోహన్ రెడ్డి , పొద్దుటూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యం

మనిషి జీవితానికి మూలం ఆహారం. జీవన శక్తి, ఆరోగ్యం, ఆయుష్షు అన్నీ ఆహారం పైనే ఆధారపడి ఉంటాయి. ఆరోగ్యకరమైన, పోషక విలువలతో కూడిన ఆహారం మన శరీరానికి శక్తినిస్తుంది, మనసుకు సమతుల్యతను ప్రసాదిస్తుంది. ఈ ఆహార ప్రాధాన్యతను గుర్తుచేసే రోజే జాతీయ ఆహార దినోత్సవం. ప్రతి సంవత్సరం అక్టోబర్ 24న దేశ వ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపు కుంటారు. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారం, పోషకాహారం, ఆహార భద్రత పట్ల అవగాహన కల్పించడం. ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 16న ప్రపంచ ఆహార దినోత్సవం జరుపుకుంటారు. ఇది 1945లో ఐక్యరాజ్య సమితి ఆహార మరియు వ్యవసాయ సంస్థ స్థాపనకు గుర్తుగా ప్రారంభమైంది. భారతదేశం దీనికి విస్తరణగా అక్టోబర్ 24న జాతీయ ఆహార దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. భారతదేశం స్వాతంత్ర్యం అనంతరం తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంది. 1950-60 దశకాల్లో దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతింది. ఆహార ధాన్యాల దిగుమతులపై ఆధారపడిన పరిస్థితి నెలకొంది. ఈ సంక్షోభం దృష్ట్యా ప్రభుత్వం 1965లో హరిత విప్లవం కార్యక్రమాన్ని చేపట్టి వ్యవసాయోత్పత్తిని గణనీయంగా పెంచింది. 1970 నాటికి భారత్ ఆహార స్వావలంబన సాధించింది. 1951లో దేశవ్యాప్తంగా ఉత్పత్తి అయిన ధాన్యం 51 మిలియన్ టన్నులుగా ఉండగా, 2023 నాటికి అది 329 మిలియన్ టన్నులకు చేరింది. గోధుమ, వరి, జొన్న, మక్క వంటి ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ టాప్ త్రయంలో స్థానం పొందింది. కానీ ఉత్పత్తి పెరిగినా ప్రజల్లో పోషకాహార లోపం ఇంకా తీవ్రమైన సమస్యగానే ఉంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం భారత దేశంలో ఐదేళ్ల లోపు పిల్లల్లో 35.5 శాతం వృద్ధి తగ్గిన వారు, 32.1 శాతం బరువు తక్కువగా ఉన్నవారు, మహిళల్లో 57 శాతం రక్తహీనతతో బాధపడు తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ శాతం మరింత ఎక్కువగా ఉంది. ఇది మన ఆహార అలవాట్లు, పోషక విలువల లేమి, ఆహార విద్య కొరత కారణంగా ఏర్పడిన దుస్థితి. మన ఆహారపు పద్ధతులు కాలక్రమేణా విపరీతంగా మారాయి. తరం మార్పుతో పాటు ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్డ్ ఆహారాలు, ప్యాకేజ్డ్ పదార్థాల వాడకం పెరిగింది. పూర్వం గృహాల్లో సిద్ధం చేసే సహజ ఆహారం స్థానంలో నేడు జంక్ ఫుడ్‌కి ప్రాధాన్యం పెరిగింది. దీని ఫలితంగా ఊబకాయం, డయాబెటిస్, హైపర్ టెన్షన్, హృద్రోగాలు వంటి జీవనశైలి జనిత వ్యాధులు విస్తరించాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2023 నివేదిక ప్రకారం భారత దేశంలో 20 నుండి 40 ఏళ్ల మధ్య వయస్సు గల యువతలో 25 శాతం మందికి పైగా ఊబకాయ సమస్యతో బాధపడు తున్నారు. అదే సమయంలో పిల్లల్లో డయాబెటిస్ కేసులు కూడా గత దశాబ్దంలో రెండింతలు పెరిగాయి. ఈ నేపథ్యంలో జాతీయ ఆహార దినోత్సవం మనకు ఒక మేలుకొలుపు పిలుపు. ఆహారం కేవలం శారీరక అవసరం కాదు, అది ఒక సామాజిక, సాంస్కృతిక అంశం కూడా. భారతీయ ఆహార సంస్కృతి ప్రకృతితో ముడిపడి ఉంటుంది. తినే ముందు భోజనానికి నమస్కరించడం, పచ్చిమిరప, ఉప్పు, పెరుగు, నిమ్మరసం వంటి వాటిని సమతుల్యంగా వాడటం మన సాంప్రదాయం. ఉదయం తేలికపాటి ఆహారం, మధ్యాహ్నం పూర్తి భోజనం, రాత్రి తక్కువ భోజనం అనే పద్ధతి వైద్యపరమైన ఆధారాలపై నిర్మితమైంది. ఇవన్నీ మన పూర్వీకుల శాస్త్రీయ ఆహార చైతన్యానికి నిదర్శనం. భారతదేశంలో ప్రభుత్వం కూడా పోషకాహార లోపం నివారణ కోసం పలు కార్యక్రమాలు చేపట్టింది. 1975లో ప్రారంభమైన ఇంటిగ్రేటెడ్ చైల్డ్

# జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ యస్. రమణ గారి ఆధ్వర్యంలో బద్వేల్ అట్లూరు మండలాల్లో సమీక్ష సమావేశాలు

**బద్వేల్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ యస్. రమణ గారి ఆధ్వర్యంలో బద్వేల్ మరియు అట్లూరు మండలాల్లో సిబ్బంది మరియు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ప్రజాదరణ పెంపునకు అవసరమైన చర్యలపై ఈ సమావేశాల్లో సమగ్రంగా చర్చించారు. మొదట బద్వేల్ విద్యుత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించబడింది. అనంతరం అదే అంశంపై అట్లూరు మండలంలోని విద్యుత్ కార్యాలయంలో మరో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశాల్లో ప్రజల అభిప్రాయాన్ని మెరుగుపరచడం, విద్యుత్ సంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించడం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించబడింది. ఈ సందర్భంగా యస్. రమణ గారు మాట్లాడుతూ ప్రజాదరణ స్థితి: జిల్లాలోనే తక్కువగా బద్వేల్ మండలంలో ప్రజాదరణ 51.25%గా, అట్లూరు మండలంలో 46.15%గా నమోదైనట్లు తెలిపారు. విద్యుత్ సమస్యలపై తక్షణ స్పందన: విద్యుత్ సరఫరా అంతరాయం, లో వోల్టేజ్ వంటి సమస్యలపై ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాల్సిన అవసరాన్ని హితవుగా తెలియజేశారు. హెడ్క్వార్టర్స్‌లో నివాసం సిబ్బంది మరియు అధికారులు తమ నియమిత కేంద్రాల్లో నివసిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అంతరాయంలేని విద్యుత్ సరఫరా: ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లను పర్యవేక్షిస్తూ నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించాలని తెలియచేసారు. లో వోల్టేజ్ సమస్యల పరిష్కారం: అవసరమైన ప్రాంతాల్లో క్రొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి, నెట్వర్క్ బలోపేతం ద్వారా లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సూచనలను అమలు చేయడం ద్వారా



ప్రజల అభిప్రాయం సంస్థపై గణనీయంగా మెరుగుపడి, సంతృప్తికర స్థాయికి చేరుతుందని తెలియచేసారు. అంతిమంగా, అధికారులు మరియు సిబ్బంది ప్రజలతో మరింత సమీపంగా ఉండాలని, పారదర్శకత మరియు బాధ్యతాయుత సేవా ధోరణిని పాటించాలని తెలియచేసారు. ఈ సమావేశం లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీపతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కులయప్ప, ఏ.ఇ లు షర్మిల, శివ, విజయ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

డివైఎఫ్ఐ జిల్లా అధ్యకులు ముడియం చిన్ని

**బద్వేల్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు వైద్య సదుపాయాలు అందించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యకులు ముడియం.చిన్ని తెలిపారు. గురువారం నాడు కడప లో జిల్లా కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ గత నాలుగు రోజులు నుండి భారీ నుండి అతి భారీ వర్షాలు రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్నాయని కడప జిల్లా లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయని దీని వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.మరో వైపు వర్షాలు కారణంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని,జ్వరాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు.కావున జిల్లా లోని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు జిల్లా లో ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్యం అందించాలని కోరారు.అంతే కాకుండా పి హెచ్ సి కేంద్రాలలో వైద్యులు నిత్యం అందుబాటులో ఉండే విధంగా మెడిసిన్స్ అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.దీనిని ఆసరాగా చేసుకుని జిల్లా లో ప్రైవేటు




ఆసుపత్రులు,ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల విచ్చలవిడిగా ప్రజల వద్ద వచ్చిందంతా గుంజుతున్నారని అన్నారు. వీటిపైన కూడా ప్రస్తుత తరుణంలో తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే.ఆదిల్,నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

# వేడంగి హిందూ స్మశాన వాటిక వద్ద స్నానముల వాటర్ ట్యాంక్ ప్రారంభం.





**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 23. పాలకొల్లు నియోజకవర్గం** వేడంగి గ్రామం లో హిందూ స్మశాన వాటిక వద్ద స్నానములు చేయటానికి దాతల ఆర్థిక సహకారంతో రూ. 5లక్షల 50వేలుతో నిర్మించిన వాటర్ ట్యాంక్ ను గురువారం గ్రామ సర్పంచ్ సి హెచ్ పద్మపార్వతి శారద గ్రామపెద్దలు కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హిందూ స్మశానవాటిక వద్ద స్నానములు చేయటానికి అవసరమైన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించటం ప్రశంస నీయమన్నారు. ఇందుకు సహకరించిన కూటమి నాయకులను వివిధ సంఘముల నాయకులను ఆమె అభినందించారు. జనసేన నాయకులు బొలిశెట్టి నాగ రమేష్ మాట్లాడుతూ ఈ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి యర్రంశెట్టి కాశీ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సుమారు రెండు లక్షలు వేడంగి శ్రీ సీతారామాంజనేయ శెట్టి బలిజ సంఘము యాభై వేల రూపాయలు రజక జన సేవా సంఘము ఇరవై ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారన్నారు. హిందూ స్మశాన అభివృద్ధి కమిటీ గ్రామం లోని దాతల వద్ద నుండి వారి తల్లి తండ్రుల జ్ఞాపకార్థంగా అందించిన సుమారు మూడు లక్షల రూపాయలు సేకరించి వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులకు వెచ్చించటం జరిగిందని తెలిపారు. స్థానిక జనసేన నాయకులు రేఖపల్లి శ్రీనివాసరావు ఆయన మామగారయిన జున్నురు వాస్తవ్యులు కీర్తి శేషులు కొప్పర్తి నాగేశ్వరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు అందచేసిన లక్ష రూపాయలు తో స్మశానం దగ్గర కు వచ్చిన ప్రజలు కూర్చోవటానికి రేకు షెడ్ నిర్మాణం చేశామని తెలిపారు. గ్రామ ప్రముఖులు, వివిద సంఘాల పెద్దలు టీడీపీ జనసేన బిజెపి పార్టీల గ్రామ నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# రోడ్ల వెంబడి చెట్ల తొలగింపు

సర్పంచ్ ఓబులేసు

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలంలోని జొన్నగిరి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను సర్పంచ్ ఓబులేసు జెసిబి సహాయంతో గురువారం తొలగించారు. పత్తికొండ నుంచి గుత్తి మార్గమధ్యలో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి మూల మలుపుల వద్ద అధికంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు, చలికాలంలో మంచు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వాహనదారులు జాగ్రత్త వహించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలో ప్రమాదాలు నివారించే కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని సర్పంచ్ ఓబులేసు తెలిపారు.



## ప్రొద్దుటూరు నుంచి అరుణాచలం కి ఏపీఎస్ఆర్టీసీ బస్సులు

– డిపో మేనేజర్



**అక్టోబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ప్రొద్దుటూరు పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త నవంబర్ 4 వతేది మధ్యాహ్నం 1 గంటలకు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ ప్రొద్దుటూరు డిపో వారు అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రొద్దుటూరు డిపో నుండి స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయటం జరిగింది .కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసికుంటారని మనవి. రాను పోను టికెట్ ధర 1250/- టికెట్స్ కొరకు 9966525210 సంప్రదిచగలరు లేదా ఏపీఎస్ఆర్టీసీఆన్లైన్.ఇన్ చేసుకోగలరు. ఎవరైనా గ్రూపుగా 35 మంది భక్తులు వచ్చినచో స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రొద్దుటూరు పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త కార్తీక మాసం సందర్భంగా అక్టోబర్ 26 వతేది మరియు నవంబర్ 2 వ తేదీ 9 వ తేదీ 16 వతేది సాయంత్రం 6 గంటలకు ఏపీఎస్ఆర్టీసీ ప్రొద్దుటూరు డిపో వారు అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రొద్దుటూరు డిపో నుండి స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయటం జరిగింది .కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసికుంటారని మనవి. రాను పోను టికెట్ ధర 1250/- టికెట్స్ కొరకు 9966525210 సంప్రదిచగలరు లేదా ఏపీఎస్ఆర్టీసీఆన్లైన్.ఇన్ చేసుకోగలరు. ఎవరైనా గ్రూపుగా 35 మంది భక్తులు వచ్చినచో స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుంది.


## అధికారులతో కలిసి పెద్ద చెరువును పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బద్వేల్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ నుంచి వచ్చే నీటితో నిండిన బద్వేల్ పెద్ద చెరువును గురువారం నాడు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలుగు గంగ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తెలుగు గంగ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బ్రహ్మ సాగర్ నుండి వచ్చే నీటితో పెద్ద చెరువు నిండుకుండలా నిండడం సంతోషదాయకమన్నారు. కరువు తాండవించే రాయలసీమలో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రాజెక్టులన్ని నీటితో పరవళ్ళు తొక్కుతున్నాయన్నారు. గొలుసు కట్టు చేరువైన పెద్ద చెరువు నుంచి నియోజకవర్గంలోని చెరువుల అన్నింటిని నింపడం పై అధికారులతో చర్చించారు. పెద్ద చెరువు నుంచి విడుదల చేసే నీటితో అన్ని చెరువులు నిండాలని ఏదైనా చెరువుకు మరమ్మత్తులు అవసరమైతే జిల్లా కలెక్టర్ అనుమతులు తీసుకొని మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. నేల రాలే ప్రతి నీటి బొట్టును ఒడిచిపట్టి రైతుల పంటలకు ప్రాణం పోయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

– మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రా రెడ్డి



**బద్వేల్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన ఈ క్రాప్ చేయించుకున్న రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని వాటి ద్వారా రైతుల ధాన్యాన్ని ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు.. అదేవిధంగా గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో కూడా పలు ధాన్యాలను కొనుగోలు చేస్తుందన్నారు .ఈ క్రాప్ చేసుకున్న ప్రతి రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. మద్దతు ధరలకు పంటలు అమ్ముకోవాలంటే తప్పనిసరిగా "ఈ-పంట చేసుకొని ఉండాలని ఆయన సూచించారు.. ధాన్యం నిల్వ ఉంచేందుకు నియోజక వర్గంలో గోడౌన్స్ కూడా ఏర్పాటు చేశామన్నారు.. ప్రతి రైతులు దాన్యం అమ్ముకోవాలంటే వారికి సంబంధించిన రైతు భరోసా కేంద్రానికి వెళ్లి సంప్రదించాలన్నారు. రైతుల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇకపై రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించదన్న బెంగ లేదన్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటన చేసిందన్నారు.. కావున రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

## బయోమెట్రిక్ అప్డేట్ కార్యక్రమం



**రుద్రవరం అక్టోబర్ 23 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం చైతన్య ఈ ఎం యు పి స్కూల్ నందు 23, 24, 25వ తేదీలలో విద్యార్థుల ఆధార్ ఎం బి యు అప్డేషన్ కొరకు గౌరవ కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఎంపీడీఓమరియు ఎం ఈ ఓ 2 అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడమైనది. ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆధార్ అప్డేట్ చేసుకోని విద్యార్థుల కొరకు ఈ క్యాంప్ ఏర్పాటు చేయడమైనదని , కనుక ఈ అవకాశంను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరుచున్నామని ఎంపీడీవో మేడం గారు తెలియజేశారు. అలాగే ఎంఈఓ మేడం గారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఆధార్ అప్డేట్ చేసుకోవడం తప్పనిసరి అని కనుక ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ క్యాంపును చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేయడమైనదని ప్రతి ఒక్క విద్యార్థి ఆధార్ అప్డేట్ చేసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేశారు. అలాగే ఎంపీడీవో మేడం గారు మరియు ఎంఈఓ మేడం గారు పాఠశాల పరిసరాలను మరియు విద్యార్థుల యొక్క ప్రగతిని పరిశీలించి విద్యార్థిని విద్యార్థులు అందరూ అర్థవంతంగా ఉపాధ్యాయులు చెప్పేటువంటి విషయాలను అర్థం చేసుకొని బాగా చదువుకోవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జబ్బర్ మరియు హెడ్మాస్టర్ మేడా ప్రసాద్ డిజిటల్ అసిస్టెంట్ శ్రీకాంత్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విధులు నిర్వర్తిస్తూ మరణించిన, రిటైర్డ్ అయినటువంటి కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగా కోసం కల్పించాలి,

**12,వ పిఆర్సి ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి మధ్యంతర భృతి 30 శాతం ఇవ్వాలని మున్సిపల్ కార్యాలయం ధర్నా: ఏఐటీయూసీ**




**ఏమ్మిగనూరు అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):** స్థానిక పురుపాలక సంఘంలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన మరియు రిటైర్డ్ అయినటువంటి కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను వీధిలోకి చేర్చుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో గురువారం రోజున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు శివ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీ మున్సిపల్ వర్కర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బి ఎల్లప్ప, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి, విజయేంద్ర పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందని వారు తెలిపారు నిరంతరం ప్రజల ఆరోగ్యం కోసం పరితపించే మున్సిపల్ కార్మికుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చల్లగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉచిత పథకాలు అందించడంలో ముందున్న రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలపై శ్రద్ధ చూపడం లేదని కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి మరణించిన కార్మికులకు ఎక్స్గ్రేసి డబ్బులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, 12వ పిఆర్సి నీ ప్రకటించి మధ్యంతర భృతి 30% ప్రభుత్వం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పట్టణ విస్తీర్ణాన్ని బట్టి కార్మికుల నిష్పత్తినీ పెంచాలని పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ బకాయిలు సత్వరమే విడుదల చేయాలనీ లేనిపక్షంలో దశలవారీగా పోరాటాలకు సిద్ధమవుతామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కి సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఏఐటీయూసీ నాయకులు ఖాజా,నరసింహాలు, భీముడు ,వీరేష్,నరేస్, యోహాను, నాగప్ప,విక్రమ్ చిన్నరంగడు, హరిప్రసాద్, ఖలీల్, మార్టిన్, ఆశాజ్యోతి, సుమాంజలి రాజా ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కండి

**పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ పిలుపు**
**తిరుపతి నియోజకవర్గంలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా 21 వేల సంతకాలు సేకరణ**



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసి పోరాటాలకు సిద్ధం కావాలని పిసిసి అధ్యక్షురాలు శ్రీ వైఎస్ షర్మిల రెడ్డి పిలుపునిచ్చారు. ఏఐసిసి, పిసిసి పిలుపుమేరకు ఓట్ చోరీకి వ్యతిరేకంగా తిరుపతి నియోజకవర్గ పరిధిలో సేకరించిన 21 వేల ప్రజా సంతకాలను గురువారం విజయవాడలోని పిసిసి కార్యాలయంలో అధ్యక్షురాలు శ్రీ వైఎస్ షర్మిలమ్మకు తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు, పార్లమెంట్ అధ్యక్షుడు బాల గురవం బాబు, రాయలసీమ జిల్లాల ఇన్చార్జ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వల్లి, తిరుపతి జిల్లా ఇన్చార్జ్ ఈద సుధాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి పిసిసి అధ్యక్షురాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే పేద బడుగు బలహీన వర్గాల ప్రజల పార్టీ అన్నారు. వారిని నమ్మించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని అభివృద్ధి పేరుతో జరుగుతున్న మాయ వెనుక మర్మాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఆరోగ్య శ్రీ ని కూటమి ప్రభుత్వం నీరుగారుస్తోందని మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడానికి ఓట్ చోరీకి పాల్పడుతోందన్నారు. దీనిపై కాంగ్రెస్ ఎంపీ, జాతీయ నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటానికి ప్రజా మద్దతును కూడగట్టాలన్నారు. ఇందుకోసం నిత్యం ప్రజల మధ్యలో ఉండాలని పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. 21 వేల మంది ప్రజల సంతకాలు సేకరించిన తిరుపతి నగర కమిటీని పీసీసీ అధ్యక్షురాలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిత్తూరు శివశంకర్, క్రిష్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాల్మన్ రాజు, శ్రీ కాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలప దామోదర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ కార్మికులకు అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

**స్విమ్స్ డైరెక్టర్ కు కార్మికులు సామూహిక వినతి.**



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** స్విమ్స్ కార్మికుల సమస్యలు గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నది. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని పలుదపాలు అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాలేదు. నేడు స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి. స్విమ్స్ డైరెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం, స్విమ్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె వేణుగోపాల్, నగర సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పి. బుజ్జి, ఎన్ మాధవ్, ఆనంద్ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్విమ్స్ ఆస్పత్రిలో 800 మంది కార్మికుల సమస్యలు మూడు సంవత్సరాలుగా కొనసాగుతుంటే యాజమాన్యం పరిష్కరించకుండా చోద్యం చూస్తుందని విమర్శించారు. గత జూన్ నెలలో కార్మికులు అధికారులకు సమస్యలు చెప్పి చెప్పి విసిగిపోయి సమ్మె నోటీసులు ఇచ్చి సమ్మె చేయడం జరిగింది. సమస్యల పరిష్కరించాల్సిన స్విమ్స్ యాజమాన్యం టీటీడీ యాజమాన్యం సమస్యను పరిష్కరించ కుండా మరింత జఠిలం చేశారన్నారు. ఎస్మా ప్రయోగిస్తాం సమ్మెలో ఉన్న కార్మికులు విధుల్లోకి చేరకుంటే విధుల నుంచి బహిష్కరిస్తామని బెదిరింపులకు పూనుకున్నారు. అయితే బెదిరింపులు లెక్కచేయని కార్మికులు ఎమర్జెన్సీ మినహా మిగిలిన వార్డులన్నీ విధులు బహిష్కరించి బైఠాయించడం జరిగిందని అన్నారు. ఈ పోరాటం నగరం అంతా చర్చినియంసమైంది, ఏమైపోతుందో అన్న ఆందోళనలో ప్రభుత్వ అధికారులు ఆర్డీవో, ఏ ఎస్ పి జోక్యం చేసుకొని టీటీడీ స్విమ్స్ యాజమాన్యాలతో చర్చలు జరిపి మూడు మాసాల గడువు కావాలని ఈ మూడు మాసాలలో శానిటేషన్ పేరు తొలగించి కార్మికులకు జీతాలు పెంచుతామని సమ్మె కాలంలో కార్మికులు పెట్టిన అన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు ఇచ్చిన గడువు మూడు మాసాలు దాటిపోయి మూడు వారాలు పూర్తయింది. అయినా అధికారులు ఎంతవరకు సమస్యను ముందుకు తీసుకుపోయి పరిష్కరించకుండా ఆలస్యం చేస్తున్నారని ఇప్పటికైనా సమస్య పరిష్కారం కావాలని కార్మికులందరూ పెద్ద ఎత్తున సామూహిక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అధికారులు ఇచ్చిన హామీలు నిద్రమత్తులో మరిచిపోయారేమో లేక పరిష్కారం చేయకూడదని ఉద్దేశంతో ఉన్నారో ఏమో తెలియడం లేదు కానీ మీరు ఇచ్చిన గడువు పూర్తయింది మా సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులకు గుర్తు చేయడం జరిగిందని అన్నారు. ధర్నా అనంతరం స్విమ్స్ డైరెక్టర్, మెడికల్ సూపరింటెండెంట్, టీటీడీ అకౌంటెంట్, కార్మికులు చేస్తున్న ధర్నా వద్దకు వచ్చి ఈ సమస్యపై యస్కీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని వాళ్లు రిపోర్టు టిటిడి కి ఇచ్చారని ఈ సమస్య చివరి దశలో ఉంది అతి తొందరలో ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని శానిటేషన్ పదాన్ని తొలగించి కార్మికులకు న్యాయం చేస్తామని సమ్మె కాలం డిమాండ్లన్నీ పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వారిచ్చిన హామీతో ధర్నా కార్యక్రమం విరమించడం జరిగింది. ఈ సమస్య త్వరగా పరిష్కరించకపోతే మరల మరో పోరాటానికి శ్రీకారం చుట్టాల్సి వస్తుందని సిఐటియు నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి రవి, అధ్యక్షులు వి సూరి, కోశాధికారి మారి ముత్తు, నాయకులు గోపి, రత్న వేలు, జనార్ధన్, కోటయ్య, జయమ్మ, కుమారి, ఎం సుబ్బు యాదవ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లాలో భారీ వర్షాలు బుగ్గవంక ప్రాజెక్ట్ నీటిమట్టం గణనీయంగా పెరిగింది.




**చింతకొమ్మదిన్నె అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లాలో కురుస్తున్న నిరంతర భారీ వర్షాల ప్రభావంతో బుగ్గవంక ప్రాజెక్ట్ జలాశయంలో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో నీటిమట్టం గేట్ లెవెల్ 180.00 మీటర్ల వద్దకు చేరింది. ఇది ప్రాజెక్ట్ నిండుకుండ స్థాయికి సమీపంగా ఉన్నదని అధికారులు తెలిపారు. వర్షాలు ఇలాగే కొనసాగితే ఎప్పుడైనా గేట్లు ఎత్తే అవకాశం ఉన్నదని వారు హెచ్చరించారు. ప్రాజెక్ట్ పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే ఉన్నత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. స్థానిక అధికారులు పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తూ, ఎటువంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా తక్షణ చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## లయన్స్ క్లబ్ డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో ఉచిత.దంత వైద్యం అందరూ సద్వినియోగం చేసుకోండి





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పట్టణంలోని. శ్రీ బావ సార క్షత్రియ కళ్యాణ మండపం లో పామిడి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనంతపురం లోని. ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్ ( సాయి నగర్ ) సౌజన్యంతో ఈనెల 26వ తేదీన ఆదివారం ఉచిత దంత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు క్లబ్ అధ్యక్షుడు కె. రఘువీర్ రావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు దంత వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ దంత వైద్య శిబిరం నందు అన్ని రకముల దంత సమస్యలు చిగుళ్ల సమస్యలు దీర్ఘకాలిక దంత సమస్యలు ప్రముఖ దంత వైద్య నిపుణులు తో ఉచితంగా పరీక్షించబడును. దంత వైద్య శిబిరం నందు దంత పరీక్షలు అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేయబడును. దంత వైద్య శిబిరం నకు వచ్చిన అందరికీ ఉచితంగా టూత్ బ్రష్ లు టూత్ పేస్టులు ఉచితముగా ఇవ్వబడును. ఈ అవకాశాన్ని పామిడి మరియు చుట్టుప్రక్కల మండల ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవల సిందిగా కోరుచున్నాము.

## ఎమ్మెల్యే కుమారుడి వివాహానికి డిప్యూటీ సీఎంకు ఆహ్వానం




**బాపట్ల అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కుమారుడు వేగేశన రాకేష్ వర్మ వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ కి వివాహ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పవన్ కళ్యాణ్ ని సాదరంగా ఆహ్వానించి, వివాహ వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు. పవన్ కళ్యాణ్ నరేంద్ర వర్మ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## మూలాపేట మూలస్థానేశ్వరాలయంలో కార్తీక మసోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిద్దాం



**అక్టోబర్ 23 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా (జ్యోతి )** నాలుగు కార్తీక సోమవారాలతో పాటు కోటిసోమవారం, కార్తీక పౌర్ణమికి ప్రత్యేక ఏర్పాట్లు, అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలినెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష పరమశివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష అధికారులకు సూచించారు. గురువారం ఉదయం మూలాపేటలోని మూలస్థానేశ్వర ఆలయంలో కార్తీక మాసోత్సవ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఆర్‌డివో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖలవారీగా చేపట్టవలసిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్‌డివో అనూష మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుంచి కార్తీక మాసం ప్రారంభమైందని, నవంబరు నెల 20వ తేదీ వరకు నిర్వహించనున్న కార్తీక మాసోత్సవాలను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలన్నారు. ఈనెల 27న మొదటి కార్తీక సోమవారం, వచ్చేనెల 3న రెండవ కార్తీకసోమవారం, 10న మూడవ కార్తీకసోమవారం, 17న నాల్గవ కార్తీకసోమవారం నాలుగు కార్తీక సోమవారాలతో పాటు ఈనెల 30న కోటి సోమవారం, వచ్చేనెల 5న కార్తీక పౌర్ణమి వంటి ప్రత్యేక పర్వదినాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రధానంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. శివాలయం వెనుకవైపున పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. అగ్నిమాపకశాఖ, విద్యుత్‌శాఖ అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. అన్నిశాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి కార్తీక మాసోత్సవాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆర్డీవో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి కోవూరు జనార్దన్‌రెడ్డి, ఈవో అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, ఆలయ ప్రధానార్చకులు వందవాశి శివకుమార్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక దీపం పూజ సామాగ్రి పంపిణీ





**శిరివెళ్ల అక్టోబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండలంలోని పలు గ్రామాలలో ఆదరణకు నోచుకోని ఆలయాలను గుర్తించి ఆదరించడమే లక్ష్యమని దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం నాడు పలు గ్రామాలలో గల దేవాలయాలకు కార్తీక దీపం పూజ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ భక్తిని పెంపొందించేందుకు మారుమూల గ్రామాల్లో దుప దీప నైవేద్యాలకు నోచుకోనటువంటి దేవాలయాలకు కార్తీక మాస సందర్భంగా పూజా సామాగ్రిని అందించి కార్తీక మాసంలో ప్రతిరోజు నిత్యం పూజ జరిగే విధంగా ఉండాలని ఉద్దేశంతో దేవాలయాలకు పూజా సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దానధర్మ ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ ఏడాది నంద్యాల జిల్లాకు వంద దేవాలయాలను గుర్తించి పూజా సామాగ్రిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దానధర్మ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర రెడ్డి, మండల కమిటీ సభ్యులు సుబ్బరాయుడు స్వామి, నరసింహ, గోవిందు స్వామి, ఓబులేసు, సుబ్బారావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. అంతేకాకుండా ఈ యొక్క ట్రస్టు ద్వారా సామూహిక వరలక్ష్మి వ్రతాలు, దేవాలయాలకు విగ్రహాల వితరణ, సామూహిక అక్షరాభ్యాసం, విద్యార్థినీ విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు ఇలాంటి అనేక కార్యక్రమాలు దాతల సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో చేపడుతున్నట్లు వారు తెలిపారు. అందులో భాగంగానే కార్తీక మాస సందర్భంగా పూజా సామాగ్రిని అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# మీ సంతకం..పిల్లల భవిష్యత్‌కు బాట

**మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు నిరసనగా కోటిసంతకాల సేకరణ అయ్యవారిపల్లి గ్రామంలో రచ్చబండలో వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి**



**గుంతకల్లు అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** మీ సంతకం మీ పిల్లల భవిష్యత్‌కు బంగారు బాట వేస్తుందని, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ చేపట్టిన కోటి సంతకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం గుంతకల్లు మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ వెంకటలక్ష్మి తన జరిగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వైకాపా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కళాశాలలు తెచ్చారని,పలు కళాశాలలు నడుస్తున్నాయని, మరి కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.పేదవాళ్లు అభివృద్ధి చెందడం ఇష్టం లేని చంద్రబాబు మెడికల్ కళాశాలలన్నీ ప్రైవేట్‌పరం చేసేందుకు కుట్రలు పన్నుతు న్నారని అన్నారు.ప్రైవేట్ వ్యక్తులకు అమ్మేయడం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజల విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షగా మార్చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోను, ఇప్పుడు కూడా చంద్రబాబు పరిపాలనలో ఒక్క మెడికల్ కాలేజీ తీసుకునిరాక పోగా జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన మెడికల్ కాలేజీలను అమ్మకానికి పెట్టడం సిగ్గుచే టని అన్నారు.ఇటువంటి దుర్మార్గపు పనిని అడ్డుకునేం దుకు రాజకీయాలకు అతీతంగా జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలంతా ఏకంకావాలని పిలుపునిచ్చా రు. నమ్మి ఒట్లు వేసిన ప్రజలను నట్టేట ముంచడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని పేర్కొన్నారు. మెడికల్ కళాశాలల్ని రక్షించు కుంటేనే భవిష్యత్‌లో పేదల పిల్లలు వైద్యులు అవుతారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాలు సేకరించి వాటిని గవర్నర్‌కు పంపించి చంద్ర బాబు దుష్టపన్నాగాన్ని అడ్డు కోవాలని నైరుతి రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుంతకల్లు మండల అధ్యక్షులు రాము, పట్టణ అధ్యక్షులు ఎం డి ఆర్ ఖలీల్, అయ్యవారిపల్లి గ్రామ వైకాపా నాయకులు శివరామి రెడ్డి, వజ్రనాథ్ రెడ్డి, యూత్ అధ్యక్షులు నారోత్తమ రెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు బి. తిమ్మారెడ్డి, నియోజకవర్గం అనుబంధ సంఘాల నాయకులు మరియు మండల కమిటీ అనుబంధ సంఘాల నాయకులు ఆ గ్రామాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరువూరు ఎమ్మెల్యే...విజయవాడ పార్లమెంట్ సభ్యులు మధ్య ఐదు కోట్ల గందరగోళ పంచాయితీ




**జి.కొండూరు:( అక్టోబర్ 23 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. మాటల యుద్ధం కాస్త బ్యాంకు లావాదేవీల వరకు వెళ్లింది. ఈ నేపథ్యంలోనే కొలికపూడి వాట్సప్ స్టేటస్ కలకలం రేపుతోంది.తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు గత ఎన్నికల్లో ఐదు కోట్ల రూపాయలు సీటు కోసం తనకు ఇచ్చినట్టు నింద ఆరోపణలు చేయడం తగదని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగానే కేశినేని చిన్ని మాట్లాడుతూ... రాజకీయాల కోసం తాను ఎప్పుడు రంగులు మార్చలేదని, ఐదు లక్షలు...పది లక్షల కోసం, సీటు అమ్ముకునే రకాన్ని కాదని,కేశినేని చిన్ని తెలిపారు.పార్టీ అధిష్టానం తనపై ఆగ్రహంతో ఉందని, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు.ఇప్పటివరకు ఏ అధిష్టానం నన్ను పిలవలేదని ఆయన తెలిపారు.ఒకవైపు తిరువూరు నియోజవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు గత ఎన్నికల్లో... ఫిబ్రవరి నెలలో మూడు విడతలుగా సీటు కోసం కేశినేని చిన్నికి 60 లక్షలు ఇవ్వడం జరిగిందని,మిగిలిన అమౌంట్ త్వరలో చెబుతానని కొలికపూడి శ్రీనివాసరావు సోషల్ మీడియా ద్వారా తెలిపారు. తాను అమరావతికి కట్టుబడి ఉన్నానని మూడు రాజధానులకు వ్యతిరేకమని గతంలో అనేక శిబిరాలు పెట్టి చంద్రబాబు మెప్పు పొందానని కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు ఐదు కోట్ల రూపాయలు తన సీటు కోసం అడిగిన మాట వాస్తవమేనని,ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు గురువారం తిరువూరు నియోజవర్గాన్ని సందర్శించిన సమయంలో కొటికపూడి శ్రీనివాసరావు స్పందిస్తూ,ఆ కార్యక్రమంలో పాలుకోకుండా... ఎప్పుడు పడితే అప్పుడు రావటానికి.. ఎప్పుడు పడితే అప్పుడు వెళ్ళటానికి తిరువూరు పార్కు కాదని ఎద్దేవా చేశారు.తిరువూరు ఎమ్మెల్యే విజయవాడ పార్లమెంట్ సభ్యులు వీరిద్దరి మధ్య జరుగుతున్న ఐదు కోట్ల గందరగోళంలో పార్లమెంట్ స్థాయిలో ఓటర్లు,కార్యకర్తలు విస్మాయం చెందుతున్నారు. ఈ ఐదు కోట్ల పంచాయతీ తేలాలంటే అధికార పార్టీ అధిష్టానం విచారణ జరపవలసి ఉంది. పార్టీ అధిష్టానం ఈ గందరగోళంపై ఈ ఇద్దరు పై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోనుందో తెలియాల్సి ఉంది.

## ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పనే కూటమి ప్రభుత్వం ధ్యేయం

– ఎమ్మెల్యే కూన రవికుమార్



**బూర్జ ,ప్రజా జ్యోతి న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గంలోని బూర్జ మండలంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా బూర్జ పంచాయతీలో రూ.95 లక్షల వ్యయంతో నిర్మించిన 60 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంక్‌ను ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు చేరేలా జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి ఏర్పాటు చేశామని ఇంకా నియోజవర్గంలో విస్తృతంగా అన్ని డిపార్ట్మెంట్లో అభివృద్ధికి సంబంధించిన పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ స్టేట్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ , మండల అధ్యక్షులు వావిలపల్లి రామ్ జీ ,పీరుకట్ల సీత బాబు , వ్యాపార వెంకటేష్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్. డబల్యూ.ఎస్ అధికారులు, గ్రామ పెద్దలు , ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై బాల బాలికలకి అవగాహన కల్పించిన ఎస్సై లక్ష్మీకాంతం



**కాకినాడ జిల్లా అక్టోబర్ 23(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం అన్నారు. గురువారం ప్రత్తిపాడు మండలం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పలు అంశాలపై ఎస్సై లక్ష్మీకాంతం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు,ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక,శారీరక,మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు,ఈవ్ టీజింగ్ మరియు పలు చట్టాలపై కూడా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థినీ విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించి తమ తల్లిదండ్రులు మోసపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలిపారు.ఫోక్సో కేసు, ఈవ్ టీజింగ్,రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.పిల్లల భద్రతపై తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## లెక్కల వారి వివాహ గంధపు నలుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..



**కలిగిరి అక్టోబర్ 23(ప్రజా జ్యోతి న్యూస్)** వీర్నకొల్లు గ్రామానికి చెందిన లెక్కల రమణమూర్తి – శ్రీమతి విజయలక్ష్మి దంపతుల కుమారుడు జస్వంత్ గంధపు నలుగు కార్యక్రమం ఘనంగా ఆనందభరిత వాతావరణంలో సంతోషంగా, సాంప్రదాయ బద్ధంగా జరిగింది. ఈ గంధపు నలుగు వేడుకలో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు హాజరై, వరుడు జస్వంత్‌ను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన జస్వంత్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, జీవితంలో అన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే, లెక్కల వారి కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా కొంత సమయం ముచ్చటించి, వారి సంతోషాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, ఆత్మీయులు పాల్గొని వరుడును ఆశీర్వదించారు.

## దేశ భవిష్యత్తు బాలికలదే. ఆడపిల్లల భవిష్యత్తుకు పునాదులు వేద్దాం.





**శిరివెళ్ల అక్టోబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి హైస్కూల్ నందు ఆడపిల్లల్ని చదివిద్దాం బావి భారతల ఉత్తమ భవిష్యత్తుకు పునాదులు వేద్దామని ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్లు పేర్కొన్నారు. గురువారం నాడు స్థానిక వీరారెడ్డి పల్లె హై స్కూల్ నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్లు మరియు విద్యాశాఖ టీచర్లు వైద్య ఆరోగ్యశాఖ ఆశా వర్కర్లు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ ఆడపిల్లల హక్కులు నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న సవాల సమస్యల గురించి చర్చించి తగు చర్యలు తీసుకునేందుకు హేత ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలికల దినోత్సవం అని నిర్వహిస్తుందని చెప్పారు. బాల్య వివాహాలు ఏ దశలను ప్రోత్సహించకూడదని చెప్పారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బాలికల హక్కుల పరిరక్షణ కుటుంబం నుండే ప్రారంభం కావాలి అన్నారు. చదువుకునే స్వేచ్ఛ నాణ్యమైన విద్య నైపుణ్యాలు బాలికకు అందుబాటులో ఉన్నప్పుడే బాలికల భవిష్యత్తు అభివృద్ధి పథంలో చూడగలమని తెలిపారు. అదేవిధంగా8, 9, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కళావతి, సునంద, శాంతి మరియు ఆశ వర్కర్లు మహాలక్ష్మి, హసీనా, మరియు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మన్నెం నరసారెడ్డి గారి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్...





**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 23(ప్రజా జ్యోతి న్యూస్)** బుచ్చిరెడ్డిపాలెం డి.ఎల్.ఎన్.ఆర్ ప్రభుత్వ హైస్కూల్‌లో పీటీ మాస్టర్‌గా క్రమశిక్షణతో, నిబద్ధతతో, సేవా భావంతో విధులు నిర్వర్తించిన మన్నెం నరసారెడ్డి గారు (మన్నెం మధుసూదన్ రెడ్డి గారి తండ్రి) అంతిమయాత్రలో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు పాల్గొని ఘన నివాళులర్పించారు.మన్నెం నరసారెడ్డి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భగవంతుణ్ణి మనసారా ప్రార్థిస్తున్నానని శ్రీ కాకర్ల సురేష్ గారు తెలిపారు.

# అట్టహాసంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలు






**అక్టోబర్ 23 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** యువజన సంక్షేమ శాఖ , సెట్నెల్ నెల్లూరు వారి ఆధ్వర్యం లో జిల్లా స్థాయి యువజనోత్సవాలను ఈ రోజు అనగా తేది.23.10.2025న డి.కె.డబ్ల్యూ . ప్రభుత్వ డిగ్రీ కళాశాల , నెల్లూరు నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ అల్లం శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ దేశ నిర్మాణానికి మూల స్తంభంలాంటి యువతరం లో స్ఫూర్తి నింపడానికి శ్రీ స్వామి వివేకానంద అనేక ఉత్తేజకర ప్రసంగాలు చేశారని అందులో "స్వయంకృషి పట్టుదల దృడసంకల్పం ఈ మూడు మనల్ని ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతుంది అనే ప్రసంగాన్ని యువతకు తెలియజేస్తూ యువత దానిని స్పూర్తిగా తీసుకోవాలని తెలియజేశారు. శ్రీ ఎ. నాగేశ్వర రావు, ముఖ్యకర్యనిర్వహణాధికారి, సెట్నెల్, నెల్లూరు గారు మాట్లాడుతూ యువతః అందరూ శ్రీ స్వామి వివేకానందుని బాటలో నడవాలని యువతను ఉద్దేశించి పట్టుదల వదలకుండా చేసే ప్రయత్నం చివరకు విజియాన్ని చేకూరుస్తుందనిఒక్క రోజులో ఏమి సాధించలేమని తెలియజేశారు. డా!! గిరి, ప్రిచ్నిపాల్, డి.కె.డబ్ల్యూ . ప్రభుత్వ డిగ్రీ కళాశాల , నెల్లూరు వారు మాట్లాడుతూ యువత అందరూ మందలో ఒక్కరిగా ఉండకండి వందలో ఒక్కరిగా ఉండటానికి ప్రయత్నించాలని తెలియజేశారు. డా!! యం. రమణా రెడ్డి. డి.కె.డబ్ల్యూ . ప్రభుత్వ జూనియర్ కళాశాల , నెల్లూరు మాట్లాడూతూ ఈ దేశం పురోగతి సాధించాలన్న యువతను విజ్ఞానవంతులుగా, నిపుణులుగా తీర్చిదిద్దుకోవాలని అనే శ్రీ స్వామి వివేకానంద సూక్తిని తెలియజేశారు. ఈ జిల్లా యువజనోత్సవాల నందు నిర్వహించిన పోటీలలో న్యాయనిర్ణేతలచే 1, 2వ స్థానం పొందిన వారి యొక్క పేర్లను దృవికరించడమైనది. జానపద నృత్యం (గ్రూప్) నందు కె. నిఖిత బృందం మొదటి స్థానం, జి. సుప్రియ బృందం రెండవ స్థానం, జానపద సంగీతం (గ్రూప్) నందు వి.యస్.ఆయాన బృందం మొదటి స్థానం, టి. భవాని బృందం రెండవ స్థానం, కథా రచన నందు ఆర్.మహేష్ మొదటి స్థానం , వి. మహిత రెండవ స్థానం, పెయింటింగ్ నందు కె. వైష్ణవి మొదటి స్థానం, వి. చందన రెండవ స్థానం , ప్రసంగ పోటీ నందు బి. అభిషేక్ మొదటి స్థానం, షేక్ రజియా రెండవ స్థానం, కవిత రచన నందు చదలవాడ జైస్వాల్ మొదటి స్థానం, యం కవిత రెండవ స్థానం, సైన్సు మేళా నందు మొహమ్మద్ జహీర్ అహ్మద్ బృందం మొదటి స్థానం, డి. సీతా మహాలక్ష్మి బృందం రెండవ స్థానం కైవసం చేసుకునారు. పై పోటీలలో తమ ప్రతిభ కనబరచిన కళాకారులందరిని శ్రీ ఎ. నాగేశ్వర రావు, ముఖ్యకర్యనిర్వహణాధికారి, సెట్నెల్, నెల్లూరు వారు అభినందిచడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ ఎ. మహేంద్ర రెడ్డి, జిల్లా యూత్ అధికారి, నెహ్రూ యువ కేంద్ర, నెల్లూరు, డా!! కె. ఈశ్వరమ్మ, కల్చరల్ కన్వీనర్ , డి.కె.డబ్ల్యూ . ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సెట్నెల్ మేనేజర్ శ్రీ బి. శ్రీనివాస రావు గారు, సెట్నెల్ సూపరింటెండెంట్ శ్రీ యం.డి. గయాస్ అహ్మద్ గారు మరియు సెట్నెల్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 459 మంది యువత హాజరైనారు. ఎ. నాగేశ్వర రావు,
ముఖ్యకర్యనిర్వహణాధికారి,
సెట్నెల్- నెల్లూరు.

# మార్టేరు ఆచంట ప్రధాన రహదారి రూ. 4 కోట్లతో అభివృద్ధి:ఎమ్మెల్యే పితాని.






**పోడూరు, అక్టోబర్23,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** మార్టేరు,కోడేరు రహదారి రూ 4కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నాయని, మాజీ మంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం లో పల్లె పల్లె కు పితాని కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన పర్యటించి, ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బైపాస్ రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదలకు చర్యలు తీసుకున్నామన్నారు. అన్న కాంటీన్ త్వరలో ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రికి తాగునీటి పైపులైన్లు, గైనకాలజీ విభాగానికి డాక్టర్ నియామకం చేపట్టినట్లు వివరించారు. ఇళ్లు కట్టుకోవాలనుకునే వారికి రూ. 2 లక్షల సహాయం అందిస్తామని, పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఆచంట నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి రూ. 15 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఆచంట ముత్యాలగుడిమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 2.5 కోట్లతో నిర్మాణం చేయనున్నామని ,గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలు పరిష్కరించేందుకు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మండల స్థాయి అధికారులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ విజయానికి తాండ్ర సాంబశివరావు తోడ్పాటు

### ఎక్స్ ఆర్మీ భవనం మాధవ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు




**బాపట్ల అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ2025 లో మాజీ సైనికులకు కేటాయించిన రిజర్వేషన్ల అమలు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు చేసిన కృషి విశేషమని, మాజీ సైనికుల కోటాలో ఉపాధ్యాయునిగా ఎంపికైన భవనం మాధవ రెడ్డి (ఎక్స్ ఆర్మీ) అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయునిగా నియామక పత్రం అందుకున్న వెంటనే తాండ్ర సాంబశివరావును మర్యాదపూర్వకంగా కలిసి మాధవ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఆయన మాట్లాడుతూ, ఉద్యోగ సాధనలో తనకు సహాయం చేయడమే కాకుండా, ప్రతి దశలో అండగా నిలిచిన తాండ్ర సాంబశివరావు సేవ మరువలేనిదని చెప్పారు. అదే విధంగా తనకు మద్దతుగా ఉన్న బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి కి కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి ఆధ్వర్యంలో బాపట్ల మాజీ సైనికులు భవనం మాధవ రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, మాజీ సైనికుల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా మా సంఘం కట్టుబడి ఉంది. మెగా డీఎస్సీ సందర్భంగా విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం, సైనిక్ వెల్ఫేర్ ఆఫీసులు, జిల్లా విద్యా అధికారులతో నిరంతర చర్చల ద్వారా సమస్యల పరిష్కారం సాధించాం అని సూచించారు. మాజీ సైనికుల సంక్షేమం కోసం ఏ స్థాయిలోనైనా పోరాడతామన్నారు. మెగా డీఎస్సీ-2025లో ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రతి మాజీ సైనికునికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరఫున రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, జనరల్ సెక్రటరీ షేక్ మొయినుద్దీన్, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు డి. వెంకటేశ్వర్లు, రుక్మదరరావు తదితరులు పాల్గొన్నారు.

## బూర్జ పంచాయతీలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం



**బూర్జ , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ మండలంలోని బూర్జ పంచాయితీలో నూతనంగా నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ముఖ్యంగా పేద , వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ హాల్ ద్వారా స్థానిక ప్రజలకు వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అనువైన వేదిక లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, స్థానిక అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి ఎస్పీ ఉమామహేశ్వర్




**బాపట్ల అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా వ్యాప్తంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. అక్టోబర్ 21 నుండి 31 వరకు అమరవీరుల సంస్మరణార్థం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. వారి సేవలను స్మరించుకోవడం ద్వారా ప్రజల్లో దేశభక్తి, పోలీసుల పట్ల గౌరవ భావాలు పెరుగుతాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రధాన కూడళ్లలో, రద్దీ ప్రదేశాల్లో, పోలీస్ స్టేషన్‌ల వద్ద అమరవీరుల త్యాగాలను ప్రతిబింబించే ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. ఇది అమరవీరులకు ఇచ్చే నివాళిలో ఒక భాగమని పేర్కొన్నారు. పోలీసులు కేవలం నేరాలను నియంత్రించడమే కాకుండా ప్రజల భద్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, ప్రతి కష్టసమయంలో ప్రజలకు అండగా నిలుస్తున్నారని ఎస్పీ ఉమామహేశ్వర్ ఐపీఎస్ అన్నారు.

## విశాఖ వేదికగా ఎడుఐకాన్ సత్కారం




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** మొరుసు సంజీవరెడ్డి కి గౌరవం విద్యారంగంలో విశేష కృషి చేసి, విద్యార్థుల భవిష్యత్ రూపుదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్న సరస్వతి విద్యా మందిరం హైస్కూల్ కరస్పాండెంట్ మొరుసు సంజీవరెడ్డి కి ప్రతిష్టాత్మకమైన "ఎడుఐకాన్ 2025" అవార్డు లభించింది. దేశవ్యాప్తంగా విద్యారంగంలో విశిష్టమైన సేవలు అందిస్తున్న వ్యక్తులను గుర్తించి, ప్రోత్సహించేందుకు స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, నిషా అపుస్మా, ట్రస్మా తో కలిసి మల్ల బ్యూరో ఆఫ్ చైల్డ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ సంస్థ ఈ అవార్డును అందజేస్తుంది. ఈ అవార్డు కార్యక్రమం అక్టోబర్ 23, 2025 న విశాఖపట్నం హోటల్ ఫెయిర్ ఫీల్డ్ మ్యారియట్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్, నిసా అధ్యక్షులు కులభూషణ్ శర్మ, అపుస్మా చీఫ్ మెంటర్ కృష్ణారెడ్డి, మల్ల బ్యూరో అధ్యక్షులు మల్లు రాము నాయుడు, మల్లు శ్రీవాణి ల చేతుల మీదుగా మొరుసు సంజీవరెడ్డి అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత మొరుసు సంజీవరెడ్డి ని పలువురు మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు అభినందించారు. విద్యారంగంలో ఇలాంటి ప్రతిభావంతులు గుర్తింపు పొందడం గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



**గుంతకల్లు అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి ) మరియు కళాశాల సంయుక్త ఆధ్వర్యం లో నిర్వహించే జాబ్ మేళాతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ఈనెల 25వ తేదీన నిర్వహించనున్న జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను కళాశాల ప్రిన్సిపాల్, సంస్థ ప్రతినిధులు అధ్యాపకు లు తో కలిసి ప్రిన్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన శనివారం ఉదయం 9:30 గంటలకు గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, కళాశాల కరస్పాండెంట్ కేసీ హరి కుమార్ తో కలిసి ఈ జాబ్ మేళాను ప్రారంభిస్తారన్నారునీ అన్నారు. నిరుద్యోగ యువత కు ఉద్యోగాలను కల్పించే యోచనతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరముల యువత ఇందులో పాల్గొనవచ్చునని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ ,డిప్లమో, ఏదైనా డిగ్రీ ,బీటెక్ ,పీజీ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులు అన్నారు. 1.30 నుంచి దాదాపు 4 లక్షల వరకు వార్షిక వేతనము ఉంటాయన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు 6304426349, మరియు 8096763970 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.సురేష్ బాబు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ నటరాజ్, బసెట్టి క్రిష్టయ్య,కురుపాటి రాకేష్ , బాలగంగాధర తిలక్, కంపెనీ ప్రతినిధులు శ్రావణి, లోకేష్ పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి కోసం సిపిఐ చేపట్టిన పదవరోజు దీక్షకు మద్దతు తెలిపిన వైకాపా యువ నాయకులు:

**గాది లింగేశ్వరబాబు**

**గుంతకల్లు అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణ అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమయిందని చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం యువ నాయకుడు ఎన్ గాదిలింగేశ్వర బాబు అన్నారు. ఈ సందర్భంగా గురువారం సిపిఐ పట్టణ సమితి పదవ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ దీక్షలుకు వైఎస్ఆర్సిపి గుంతకల్ నియోజకవర్గం యువ నాయకులు ఎన్ గాజులింగేశ్వర బాబు శిబిరాన్ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన అనంతరం ఎన్ గాదిలింగేశ్వర బాబు మాట్లాడుతూ కసాపురం రైల్వే లైన్ పై ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి, బళ్లారి గేట్ దగ్గర ఫ్లైఓవర్ నిర్మించాలని రోడ్లు లో ప్యాచ్ వర్క్ లు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వి గోవిందు మాట్లాడుతూ పది రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలో చేస్తున్న అధికారులకు నిమ్మకు నేరెక్కినట్టువ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షులు సుంకప్ప వార్డ్ కౌన్సిలర్ సుమో భాష, ఎంపీటీసీ ఆంజనేయులు, వైఎస్ఆర్సిపి నాయకులు



జయన్న ,లోక్య నాయక్, రంగారెడ్డి ,వై ఎస్ ఆర్ సి పి ఎస్ సి సెల్ నాయకులు జెన్నే మస్తాన్, వసంత్ ,నాగేంద్ర, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి మహేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, ఏఐటియుసి మండల నాయకులు ఈశ్వరయ్య, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# 3 వ ఈరోజు కొనసాగిన క్షవరవృత్తిదారుల రిలే నిరాహార దీక్షలు

**దీక్షకు మద్దతు తెలిపిన వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు**

**గుంతకల్లు అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో కార్పొరేట్ సెలూన్ షాపులను తొలగించాలని సాంప్రదాయ మంగలి వృత్తి దారుల ఉపాధిని కాపాడాలని రక్షించాలని గత 45 రోజులు నుండి వివిధ రూపాలలో క్షవర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వివిధ రూపాలలో అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రజా ప్రతినిధులు కాని. అధికారులు కాని. ఏ మాత్రం స్పందించిన పరిస్థితి లేదు. మరి దిక్కుతోచని పరిస్థితిలో గురువారంతో 3 వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగిం చడం జరుగు తోంది. ఈ దీక్షలకు వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గాదిలింగేశ్వర బాబు (చినబాబు) మరియు సంచార జాతుల సంఘం సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు ధనుంజయ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు వై టి సి రమేష్.,పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు ఆదినారాయణ,వైసిపి కౌన్సిలర్ సున్నప్ప,వాల్మీకి సంఘం పట్టణ అధ్యక్షుడు మాచర్ల ఎల్లప్ప,ఎస్సీ ఎస్టీ ఆర్ హెచ్ పి ఎస్ నాయకులు జన్నే మస్తాన్,అంబేద్కర్ ధర్మ పోరాట సమితి నాయకులు జే సుమంత్,వంశరాజు సంఘం పట్టణ అధ్యక్షులు అంజి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ క్షవర వృత్తిదారులది న్యాయ మైన కోరిక ఈ ఉద్యమం ప్రారంభం నుండి మేము అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్న ము దీని ప్రధాన కారణం సాంప్రదాయ మంగళ వృత్తిని వారి యొక్క ఉపాధిని కాపాడా లని రక్షించాలని ప్రధాన ఉద్దేశంతోనే ఈ ఉద్యమాల్లో



భాగస్వామ్యం అవు తున్నాము వీరి యొక్క పూరి పూర్వీకులు వృత్తి మీద ఆధారపడి జీవించేవారు అందులో భాగంగానే వీరు కూడా వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారు గుంతకల్లు పట్టణంలో ఎటువంటి పరిశ్రమలు లేవు పూర్వం నుండి ఈ వృత్తిని చేస్తున్నది. మంగలి వారే అటువంటి వృత్తిలోకి కార్పొరేట్ వాళ్లు రావడం అంటే సాంప్రదాయ వృత్తిని దూరం చేయడమే అవుతుంది వృత్తిని రక్షించా ల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మీద కూడా ఉంది ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని స్థానికంగా సాంప్రదా య క్షవర వృత్తి మీదే ఆధార పడి జీవిస్తున్న స్థానికులైన మంగలి వృత్తి దారులకు అండగా ఉండాలని, ఇప్పుడున్న కార్పొట్ మండల షాపులను అన్నిటిని తొలగిం చాలని కోరారు. దీక్షలో కూర్చు న్న వారు అజయ్,సాయి,శివ, అంజి ,రామాంజ నేయులు, సురేంద్ర బాబు,ఎర్రి స్వామి, ధనుంజయ, చంద్రశేఖర్ దీక్షలు లో కూర్చున్నారు.

# వర్షాల వల్ల నష్టపోయిన మొక్కజొన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**అక్టోబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మొక్కజొన్న రైతులకు ప్రతి ఎకరాకు 30వేలు నష్టపరిహారం ఇవ్వాలి. మొక్కజొన్న కంకులు మొలకలు రావడం గింజలు కుళ్ళి, మొలకెత్తన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని,సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల సహాయ కార్యదర్శి కేశవ,వారి బృందంతో మొక్కజొన్న రైతులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల, కలసపాడు, మండలంలోని నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 30,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి రైతులు నాదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ ఏరియా సమితి ప్రభుత్వానికి కోరడమైనది. రేయనక, పగలనక, పందులతో, పశువులతో, ఆరు మాసాలు కాపలా ఉండి పండిన పంట కూలీలత కోయించుకుని రోడ్డుపైన మొక్కజొన్న కంకులు ఆరబెట్టుకుని మిషన్లతో గింజల వలె ఆడించుకుని ఆ గింజలను అమ్ముకొని , డబ్బులు వస్తాయని ఆశతో రైతులు ఎదురుచూసే లోపు వర్షం పది రోజులు పాటు కురవడం ఎక్కడ వేసిన మొక్కజొన్న కంకులు అక్కడే వదిలేసే విధంగా మొలకలు రావడం, గింజలు మొత్తం తడిసి మట్టి ముద్దలా తయారు కావడం రైతు బాధలు ఆత్మహత్యలే శరణ్యముగా మారాయి అన్నారు. అలాగే రాజసాహెబ్ పేట, టేకురుపేట, తెల్లపాడు, దూలం వారి పల్లె, ఎక్కువ మోతాదుల్లో పంట పండించడం కోసం ఆరు మాసాలు అష్ట కష్టాలు పడితే, పండిన పంట కళ్ళ ఎదుట తడిసి



ముద్దయిపోతుంటే రైతన్న గుండెలో గుణపంతో పొడిచే విధంగా మొలకలు రావడం ఏమీ చేయలేని దిక్కు తోచని అయోమయంగా రైతు పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు ఇక కౌలు రైతులు మా పరిస్థితి ఎవరికీ చెప్పాలా ఏమి చేయాలో అర్థం కావడం లేదు కుటుంబం మొత్తం రోడ్డుపైనే రేయి పగలు కాపలా ఉన్నప్పటికీ కాపాడుకోలేకపోయి ఈ విధంగా అయితాయని అనుకోలేదని వారు ఆవేదన చెందుతున్నారు. కనుక వెంటనే కూటమి ప్రభుత్వం , వర్షం వలన దెబ్బతిన్న , మొక్కజొన్న, వరి పంటలు, రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని ఎకరాకు నష్టపరిహారం 30,000 రూపాయలు అందివ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరుమామిళ్ల మండల సమితి విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు సనమాల చెన్నయ్య, ప్రసాద్, రైతులు రవీంద్రారెడ్డి,లక్ష్మీరెడ్డి,జై నర్సింహారెడ్డి,వెంకటేశ్వర్లు, లక్ష్మ మయ్య, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా స్పటిక లింగ చర ప్రతిష్ఠా మహోత్సవం

**అక్టోబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** స్థానిక మెయిన్ బజార్ లోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో స్పటిక లింగ చర ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేకువజామున గణపతి పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, యంత్రార్చన, 121 కలశాల పూజా ద్రవ్యాలతో అభిషేకం, గణపతి, నవగ్రహ, రుద్ర హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. అదేవిధంగా ఆలయ మూలవిరాట్టు వాసవీ మాతకు ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహన్ రావు మాట్లాడుతూ పూణే నుండి తీసుకుని వచ్చిన స్పటిక లింగానికి కార్తీక మాసం అంతా భక్తులు అభిషేకం కల్పించే వీలు కల్పించామని వివరించారు. ఉదయం 11 గంటల వరకు అభిషేకాలు నిర్వహించి, సాయంత్రం గర్భగుడిలో భక్తుల సందర్శనార్థం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




## కిర్లంపూడిలో ఆకట్టుకున్న గౌరీదేవి వేషధారణలు.



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** మండల కేంద్రమైన కిర్లంపూడి ఎల్లపు వారి వీధిలో గౌరీ దేవి అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకుని వేసిన గౌరీదేవి వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.గౌరీ సంఘం నాయకులు, పెంటకోట శ్రీరాములు,గౌరీ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు సంఘ సభ్యులు మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి గౌరీదేవిని నెలకొల్పడం ఆనవాయితీగా వస్తుందన్నారు.దానిలో భాగంగా గౌరీ వేషాలు వేస్తారని అందులో భాగంగా గౌరీ సంఘ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విచిత్ర వేషదారణలు వేస్తారన్నారు. ఈ వేషధారణలను కిర్లంపూడి , చిల్లంగి, జగపతినగరం పురవీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహించి తిరిగి మళ్ళీ గౌరీదేవి అమ్మవారిని నెలకొల్పిన దగ్గరకు తీసుకువస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమంలో భాగంగా శక్తి వేషం, కాశీ కావిడి, రామలక్ష్మణులు, లవ కుశలు, జంగాలు, వాలి సుగ్రీవులు, పకీరు, విశ్వామిత్రుడు, ఇంకా వారు వేసిన అనేక వేషధారణలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ఎలక్ట్రానిక్ రంగంలో అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి




**గుంతకల్లు అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):**ఎలక్ట్రానిక్ రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ విజయ్ కుమార్ విద్యార్థులకు తెలిపారు. గురువారం ఎస్. కె. పి. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు భౌతిక శాస్త్రం విభాగం వారిచే గెస్ట్ లెక్చర్ నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమం లో రాయదుర్గం ప్రభుత్వ కళాశాలలో ఆర్. విజయ్ కుమార్ "సెల్యులర్ మొబైల్ కమ్యూనికేషన్స్" అనే అంశంపై ప్రసంగించారు. ఎలక్ట్రానిక్ రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వాటిని చక్కగా వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో భౌతిక శాస్త్ర ఇన్చార్జ్ ఏ రవిశంకర్ శర్మ మరియు అధ్యాపకుడు ఉమర్ షరీఫ్ పాల్గొన్నారు.

## గుంతలతో దారుణంగా వీధి రోడ్లు

**వర్షమొస్తే చెరువును తలపిస్తున్న వైనం!**

**ఇబ్బందుల్లో ప్రజలు – పట్టించుకోని అధికారులు**

**అక్టోబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** పోరుమామిళ్ల మండలంలోని పలు గ్రామాల్లో వీధి రోడ్లు అధ్వానంగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రోడ్లపై గుంతలతో నానా అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా ఆ గుంతల్లో నీరు నిలవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మండలంలోని రంగసముద్రం పంచాయతీ పరిధిలోని బజాజ్ షోరూం పక్క వీధి పెద్ద పెద్ద గుంతలతో అధ్వానంగా తయారైంది. వర్షం కురిసినప్పుడు ఆ గుంతల్లో వర్షపు నీరు చేరడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంటుంది. రోడ్లపై ఉన్న గుంతలను కనీసం పూడ్చకపోవడంతో వర్షం కురిసినప్పుడు ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజలు ఇబ్బందికి గురికాకుండా సిసి రోడ్ మంజూరు చేయాలని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.



## ప్రజల భద్రతకు జనసురక్ష పథకం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన శిబిరం

**బాపట్ల అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజల ఆర్థిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జనసురక్ష పథకం ప్రజలకు ఎంతో ఉపయుక్తమని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ టి. మాధురి తెలిపారు. బాపట్ల యూనియన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఆధ్వర్యంలో, చీఫ్ మేనేజర్ టి. కమలాకర్ రావు సమన్వయంతో నిర్వహించిన జనసురక్ష అవగాహన శిబిరంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ,18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల ఖాతాదారులకు పీఎం ఎస్‌బీవై కింద రూ.20,000 వరకు ప్రమాద బీమా సదుపాయం, 18 నుండి 50 సంవత్సరాల వారికి పీఎం జెజెబీవై కింద రూ.436 ప్రీమియం తో సహజ మరణ బీమా లభిస్తుంది అని వివరించారు. అదేవిధంగా, 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల వారికి అటల్ పెన్షన్ యోజన ద్వారా 60 సంవత్సరాల తర్వాత నెలవారీ పెన్షన్ లభిస్తుందని చెప్పారు.చీఫ్ మేనేజర్ కమలాకర్ రావు మాట్లాడుతూ,ఖాతాలు ఎల్లప్పుడూ సక్రమంగా వాడుతూ ఉండాలన్నారు. సైబర్ మోసాలను నివారించేందుకు కేవైసీ, రీకేవైసీ అప్‌డేట్లు తప్పనిసరి అని పేర్కొన్నారు. పదేళ్లకు పైగా వాడకపోతే ఖాతా డెఫ్‌ఖాతాగా మారి ఆ నగదు ఆర్బీఐకి చేరుతుంది. కానీ అవసరమైన పత్రాలు సమర్పించి ఖాతాను పునరుద్ధరించుకోవచ్చు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎల్డీఎం శివకృష్ణ, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, స్థానిక శాఖ మేనేజర్లు, ద్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



# శ్రీ వెంగమాంబ దేవస్థాన అభివృద్ధికి పది కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం పట్ల హర్షం .





ఫోటో రైట్ అప్:- మాట్లాడుతున్న మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్
టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ జెడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్

**ఉదయగిరి అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ విజ్ఞప్తి మేరకు దుత్తలూరు మండలంలోని నర్రవాడ గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ వెంగమాంబ తల్లి దేవస్థానం అభివృద్ధి కోసం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి 10 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు తయారుచేసి మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం పట్ల టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ జెడ్పీ చైర్మన్ పొన్నెబోయిన చంచల బాబు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఉదయగిరి పట్టణంలోని చెంచు రామయ్య నగర్ లో ఉన్నటువంటి చంచల బాబు యాదవ్ అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖకు గూగుల్ హబ్ తీసుకురావడం భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని యువ నాయకులు నారా లోకేష్ బాబు కృషితో రాష్ట్రానికి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. పారిశ్రామికవేత్తల చూపు మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు ఉందని రాష్ట్రానికి రెండు లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. శాసనసభ్యులు కాకర్ల సురేష్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషితో ఉదయగిరి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న, బజ్జ నరసింహులు, నల్లిపోగు రాజా, అంకయ్య యాదవ్, రాజా యాదవ్, అంబటి మస్తాన్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసిన కడప ఆర్ జే డి







**చాగలమర్రి , అక్టోబర్ 23(ప్రజా జ్యోతి న్యూస్ )** కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ సామ్యుయేలు గురువారం నాడు చాగలమర్రి మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, లను ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. విజిట్ లో భాగంగా స్కూల్లలో ఉన్న అసైన్మెంట్ బుక్స్ ఎఫ్ -1,ఎఫ్ -2 లను పరిశీలించి కరెక్షన్ ను వీలైనంత త్వరగా పూర్తిచేసి మార్క్స్ నమోదు చేయాలని ఆదేశించారు.రాబోయే సుమ్మాటివ్ అసెస్మెంట్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని వారికి ప్రత్యేక పునరావృత తరగతులు నిర్వహించి ప్రతి విద్యార్థి కూడా మంచి ఫలితాలు సాధించేలా చేయాలని సూచించారు. అలాగే మధ్యాహ్న భోజన కార్యక్రమం ను కూడా పరిశీలించి ఆహారం నాణ్యత, శుభ్రత మరియు వంట ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.విద్యార్థులకు సరైన పోషక ఆహారం అందించాలని నాణ్యతను కచ్చితంగా పాటించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల యొక్క హాజరు, పాఠ్య ప్రగతి, శుభ్రత మరియు పాఠశాల పర్యావరణం లను ఆయన సమీక్షించారు. ఉపాధ్యాయులు సమయపాలనతో బోధనా కార్యక్రమాలు కొనసాగించాలని విద్యార్థుల లర్నింగ్ ఔట్ కమ్స్ పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల సిబ్బందిని వారు చేసే కృషిని అభినందిస్తూ ఎఫ్ ఏ -1, ఎఫ్ ఏ -2 మరియు ఎస్ ఏ -1 రికార్డులను సక్రమంగా నవీకరించుకోవాలని అదేవిధంగా మధ్యాహ్న భోజన నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులను ఎస్ ఏ పరీక్షలకు సమర్థంగా సిద్ధం చేయాలని పాఠశాల సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండల విద్యాధికారులు అనురాధ, న్యామతుల్లా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# మెడికల్ కళాశాల ప్రవేటీకరణను అడ్డుకుని తీరుతాం



- అన్ని వర్గాల్లో కూటమి పాలనపై తీవ్ర అసంతృప్తి
- సామాన్య పేద ప్రజలకు మెడికల్ విద్య ,వైద్యాన్ని చేరువ చేసిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి
- మెడికల్ కళాశాలను ప్రవేట్ కు దారాదత్తం చేస్తే ఉపేక్షించేది లేదు
- కోటి సంతకాల సేకరణలో మాజీ స్పీకర్ ,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం, టెక్కలి సమన్వయ కర్త పేరాడ తిలక్







**టెక్కలి ,ప్రజా జ్యోతి న్యూస్ :** చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కళాశాల నిర్ణయాన్ని అడ్డుకుని తీరుతాం అని మాజీ స్పీకర్ ,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు. వైకాపా పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు టెక్కలి సమన్వయ కర్త పేరాడ తిలక్ ఆధ్వర్యంలో కోటబొమ్మాళి మండల పరిధిలో కొత్తపల్లి , సరియ పల్లి , దంత గ్రామాలలో వైఎస్సార్సీపీ చేపట్టిన కోటు సంతకాల రచ్చబండ కార్యక్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటి సంతకాల పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం తమ్మినేని సీతారాం మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయం వల్ల సామాన్య ,పేద ,మధ్య తరగతి వర్గాలు ప్రభుత్వ మెడికల్ విద్యకు దూరమవుతారని ,పీపీపీ విధానం లో మెడికల్ సీటు కొనడం వారికి కష్టతరంగా మారుతుందని అన్నారు. ప్రతీ పేదవాడికి మెడికల్ విద్య ,వైద్యం అందాలనే దృఢ సంకల్పంతో మెడికల్ కళాశాలల ఏర్పాటుకు నాడు జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుడితే బూటకపు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం దానిని సమూలంగా నాశనం చేస్తుందన్నారు. మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 28 న అన్ని నియోజకవర్గాల కేంద్రాల్లో చేపట్టబోయే ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయ కర్త పేరాడ తిలక్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలను ప్రవేటీకరణ చేస్తే పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందన్నారు. రాష్ట్రా నికి ఒక్క మెడికల్ కళాశాలను అయినా తీసుకురాలేని చంద్రబాబు నేడు మెడికల్ కళాశాలను ప్రవేటీకరణ చేసేందుకు పూనుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి అన్ని రంగాల్లో పూర్తిస్థాయిలో విఫలమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఎంపీపీలు , జెడ్పీటీసీలు సర్పంచులు , ఎంపిటిసిలు అనుబంధ సంఘాలు నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుత్తి పట్టణం లో శ్రీ సూర్యవంశ వడియ రాజుల వడ్డెర్ల సంఘం మరియు ఓసీసీఐ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం.



**గుత్తి అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్):-** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు గురువారం శ్రీ సూర్యవంశ వడియ రాజుల వడ్డెర్ల సంఘం మరియు ఓసీసీఐ ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.శ్రీ సూర్యవంశ వడియా రాజుల సంఘం అధ్యక్షులు చిరంజీవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓసిసిఐ అధ్యక్షురాలు దేరంగుల లక్ష్మీదేవమ్మ, ఓసిసిఐ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల మారుతి ప్రసాద్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వడ్డెర్లకు మరియు వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజ్ లలో 15% రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేయడంతో ఈ సంబరాలు చేస్తున్నామన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం అమలు చేసిందని వారి సందర్భంగా తెలియజేశారు. వడ్డెర్లకు మైనింగ్ లీజ్ ఇవ్వడంతో వడ్డెర సంఘం వర్గాలలో హర్షం వ్యక్తం చేస్తూ ఈ సంబరాలు చేస్తున్నామన్నారు. తమకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో వడ్డెరలను ఎస్సీ జాబితాలో చేర్చాలని అలాగే వడ్డెరలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం అవకాశం కల్పించిందని రాబోయే రోజుల్లో వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజ్ లలో 15% రిజర్వేషను నుండి30% వరకు రిజర్వేషన్ పెంచుతూ వడ్డెర్ల అభివృద్ధికి కృషి చేయాలని వారు విన్నవించుకున్నారు కూటమి ప్రభుత్వానికి ఇచ్చిన హామీ నెరవేర్చిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,నారా లోకేష్ , సహకరించిన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జై చంద్రబాబు జై జై చంద్రబాబు అంటూ నినాదాలు చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ సూర్యవంశ వడియ రాజుల వడ్డెర్ల సంఘం అధ్యక్షులు పీట్ల చిరంజీవి,తిరుపతయ్య,గౌరవ అధ్యక్షులు హనుమంతు,సెక్రటరీ చంద్ర, ఓసిసిఐ స్టేట్ ప్రెసిడెంట్ దేరంగుల లక్ష్మీదేవమ్మ, ఓసిసిఐ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల మారుతి ప్రసాద్,వడ్డెర సోదరులు,బంధువులు, ఓసిసిఐ జీవితకాలపు సభ్యులు వరదరాజులు, వడ్డే వీరాంజి, మునేష్, రంగస్వామి, పోతులూరు, నాగరాజు, మల్లికార్జున, సాయి, అంకన్న, వెంకటేశు, వడ్డెర సోదరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కోదండ రామా పిరమిడ్ ధ్యానమందిరం ప్రారంభించిన ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్

రూ 60 లక్షలతో నిర్మించిన శింగంశెట్టి గురునాథ్





**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం పరిధిలోనే ఉప్పర్లపల్లె గ్రామ సమీపంలోనే బోడబండ తిమ్మగురుడు, పకీరప్ప స్వాముల ఆలయాల వద్ద నిర్మించిన శ్రీ కోదండ రామ పిరమిడ్ ధ్యాన మందిరమును ఎమ్మెల్యే శ్యాం కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఉప్పర్ల పల్లె గ్రామానికి చెందిన అచ్చుమ్మ, పుల్లయ్య దంపతుల కుమారుడు సింగంశెట్టి గురునాథ్ రూ 60 లక్షల సొంత డబ్బులతో బోడబండ లోనే ధ్యాన మందిరం నిర్మించారు. సింగంశెట్టి గురునాథ్ తనకు జన్మనిచ్చిన గ్రామమైన ఉప్పర్లపల్లె గ్రామ ప్రజలకు భక్తి భావాలు పెంపొందించేందుకు ధ్యాన మందిరము నిర్మించారు. గత సంవత్సర క్రితం ప్రారంభమైన నిర్మాణ పనులు పూర్తి కావడంతో ఈ కార్యక్రమానికి పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. బోడబండ పకీరప్ప స్వామి ఆలయ ధర్మకర్త, ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్, నిర్వాహకులు అప్పా ప్రభాకర్ నీలా మనోహర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అన్నవరం గ్రామం కుచెందిన న్యాయవాది బత్తులరవికుమార్ కు వైయస్సార్సీపీలో దక్కిన గౌరవం



**ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి విలేకరి బి ఎస్ వి ప్రసాద్** అన్నవరం గ్రామానికి చెందిన బత్తుల రవికుమార్ కు ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు గారు వైయస్సార్ సిపి జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్ష పదవి ఇచ్చిన సందర్భంగా ఈరోజు అన్నవరం నుండి వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు ముద్రగడ గిరి గారికి ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా ఆయన ఇంటి వద్ద ఆయనకు బత్తుల రవికుమార్ వైఎస్ఆర్సిపి నాయకులు సాలువ పూల బొకేతో ఆయనను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు బొబ్బ రాడ సత్య వరప్రసాద్ కాకినాడ జిల్లా అధికార ప్రతినిధి పెదపాటి రాజేష్ బలువు బాబి స రమర్ల మధు తాటిపాక కృష్ణ పోతా ప్రగడ నాగార్జున కాంద్రకోట రాజు రాయి శ్రీనివాస్ ఆసినశ్రీను పిలక ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పరిశుభ్రతోనే ప్రజారోగ్య రక్షణ

- బుచ్చిరెడ్డి పాళెం పట్టణాన్ని పరిశుభ్రంగా వుంచండి...!
- ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకం...!
- శానిటేషన్ వర్కర్స్ కు కర్తవ్య బోధ చేసిన ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి..!





**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి న్యూస్)** భారీ వర్షాల నేపథ్యంలో చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ,బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని మస్టర్ కేంద్రాన్ని తెల్లవారుజామున 4:30 నిమిషాలకు ఆమె సందర్శించారు.. వర్షాలు ఎక్కువగా కురుస్తున్న నేపథ్యంలో నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా కాలవల్లో ఉండే చెత్తని శుభ్రంగా తీసేయాలని, తీసివేసేసిన వెంటనే బ్లీచింగ్ చల్లాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.. ఎక్కడ కూడా పాశుద్ధ్యలోపం లోపించకూడదని చైర్ పర్సన్ తెలియజేశారు .. వర్షాలు తగ్గేంత వరకు శానిటేషన్ సిబ్బంది అందరూ కూడా విధులకు హాజరవాల్సిందిగా తెలియజేశారు.. శానిటేషన్, కరెంట్, వాటర్, సిబ్బంది అందరూ కూడా అందుబాటులో ఉండాలని చైర్పర్సన్ తెలియజేశారు.

## ప్రసన్నకుమార్ రెడ్డి పరామర్శ.....



**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 23( ప్రజా జ్యోతి న్యూస్)** బుచ్చిరెడ్డి పాలెం మండలం, సల్మాన్ పురం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు మారంరెడ్డి పెంచల రెడ్డి ఇటీవల మృతి చెందడంతో నేడు సల్మాన్ పురం లోని వారి స్వగృహానికి వెళ్లి వారి ఉత్తరక్రియలు పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పినమాజీ మంత్రివర్యులు వైసీపీ రాష్ట్ర సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డివీరితోపాటురాష్ట్ర ఆఫ్కాఫ్ మాజీ చైర్మన్, కోవూరు నియోజకవర్గ పరిశీలకులు కొండూరు అనిల్ బాబు , బుచ్చి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి మరియు స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# పలు ఎత్తిపోతల పథకాలను పరిశీలించిన అంకెం ఇందిరా ప్రియదర్శిని





**జి.కొండూరు:( అక్టోబర్ 23 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ సతీమణి ఏపీ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని మైలవరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో పలు ఎత్తిపోతల పథకాలను ఆమె ఐడీసీ అధికారులతో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అంకెం ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ....రైతులకు సకాలంలో సవ్యంగా సాగునీటి సరఫరాకు చర్యలు తీసుకునే క్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సహకారంతో ఎత్తిపోతల పథకాలకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు అంకెం ఇందిరా ప్రియదర్శిని తెలిపారు.గత ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను పూర్తిగా విస్మరించిందన్నారు. దీనివల్ల వ్యవసాయాన్ని నమ్ముకుని జీవించే అన్నదాతలు సాగునీటి ఇబ్బందులతో ఎన్నో అవస్థలు పడ్డారన్నారు. కానీ సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎత్తిపోతల పథకాల నిర్వహణకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రైతులకు సాగునీటి అవస్థలు లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు అన్నీ సవ్యంగా పని చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.ఈ మేరకు ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జోరున వర్షం పడుతున్నప్పటికీ ఆమె పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా అక్కడి పంపు హౌస్లు, కాలక్రమంలో అవి నిధుల సౌలభ్యత, నిర్వహణ లేక నిరుపయోగంగా ఉన్న వైనాన్ని గుర్తించారు. కొన్ని చోట్ల మోటార్లు తుప్పు పట్టి శిథిలావస్థకు చేసిన స్థితిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఐడీసీ ఈఈ చెన్నయ్య రెడ్డి, ఏఈఈ విజయ్ చంద్ర, ఏఈ అజయ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ అన్వర్, మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెమ్ సురేష్, టీడీపీ సీనియర్ నేతలు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), బొజడ్ల పవన్ , ఆతుకూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఈమని శ్రీను, చల్లా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ అధ్యక్షుడు నామా కొండబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి




. డ్రైనేజీలకు శంకుస్థాపన

**తాళ్లపూడి, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. అనంతరం సొసైటీ అధ్యక్షుడు నామా. వెంకట సుబ్బారావు (కొండబాబు) ఆధ్వర్యంలో సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. తాళ్లపూడి సాయి స్ఫూర్తి హాస్పటల్, డాక్టర్ అగర్వాల్స్ కంటి ఆసుపత్రి, మరియు రమా డెంటల్ ఆసుపత్రి సౌజన్యంతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్లను, మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొసైటీ ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల సొసైటీ పాలకవర్గాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో సొసైటీని చైర్మన్ కొండబాబు మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.తాడిపూడి గ్రామానికి జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరైన15 లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో సిమెంట్ రోడ్లు అభివృద్ధి అలాగే రైతులు పండించిన పంటను తెచ్చుకొనుటకు పుంత రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. రైతు పండించిన పంటను తమకు ఇష్టం వచ్చిన మిల్లుకు తరలించుకోవచ్చని అన్నారు.సకాలంలో ధాన్యం బిల్లులు రైతుఖాతాలలో జమ అవుతాయన్నారు.అంతేకాకుండా రైతులకు కావలసిన ట్రాక్టర్, వ్యవసాయ మోటార్లకు కావలసిన పైపులు, స్ప్రేర్లు తదితర వస్తువులు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో విదేశీ పెట్టుబడులు తెచ్చి రాష్ట్రాన్ని 2047 విజన్ గా అభివృద్ధి పదంలో ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాలు వైకాపా రాష్ట్రాన్ని పరిపాలించి 20 సంవత్సరాలకు వెనక్కు నెట్టిందన్నారు.నియోజకవర్గంలో సొంత స్థలాలు కలిగి ఇంటి నిర్మాణాలు చేపట్టేవారు నవంబర్ 5 వ తారీఖు లోపు గృహ నిర్మాణ శాఖ కార్యాలయాల్లో నమోదు చేసుకోవాలని అన్నారు. రాబోవు రోజుల్లో నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం కేటాయించి ఇళ్ల నిర్మాణాలు చేపడతామన్నారు. అలాగే ఎత్తిపోతల పథకాలను ఆధునీకరణ చేసి రైతులకు నీరందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీలావణ్య, సొసైటీఅధ్యక్షుడు ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల. శ్రీరామ్, వ్యవసాయ శాఖ (ఏడి) సి. హెచ్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిణి రుచిత, దేవస్థానం ఈవో నామా. సూర్య ప్రకాష్, ఈవోపీఆర్డి కె. వీరన్న, తాడిపూడి సొసైటీ సెక్రటరీ బొర్రా రామచంద్రం, సొసైటీ డైరెక్టర్ నామా. రంగనాయకులు, మాజీ సర్పంచ్ లింగంపల్లి .సత్యనారాణ, టిడిపి మండల అధ్యక్షుడు సిద్దా. దుర్గా ప్రసాద్, తెలుగు యువత నాయకులు సిద్ధన. రాధాకృష్ణ రాగోలపల్లి సొసైటీ అధ్యక్షుడు అనపర్తి.ప్రసాద్,చెవ్వూరి.బంగార్రాజు, కాకర్ల శ్రీనివాస్, కొర్లపాటి, లక్ష్మణరావు, కొప్పాక. కోటీన్స్, కూచిపూడి. గణపతి, తిరుమలశెట్టి. సత్యనారాయణ, చెవ్వూరి .రాము, కూటమి నాయకులు, సొసైటీ మరియు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సాయి డిగ్రీ కళాశాల నందు ఫ్రెషర్స్ డే




**గుత్తి అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల నందు శ్రీ సాయి క్యాంపస్ సీఈవో ఏ శ్రీరాములు ఆధ్వర్యంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ రంగస్వామి రెడ్డి అధ్యక్షతన సీనియర్ విద్యార్థులు నూతనంగా కళాశాల నందు చేరినటువంటి విద్యార్థులకు స్వాగత సభ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు, ప్రజా వైద్యశాల నిర్వాకులు బి ఇస్మాయిల్, పి ఆర్ ఆర్ ఎం బి ఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్న కుమార్ హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల సీఈవో మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆశయంతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గుత్తి పట్టణం నందు కళాశాల ను స్థాపించడం జరిగినదని చాలామంది విద్యార్థులు ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దినటువంటి ఈ కళాశాల నందు బాగా చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునివ్వడం జరిగినది. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బి ఇస్మాయిల్ విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్ పెంపొందించుకోవాలని ఎటువంటి సమస్య వచ్చినా ధైర్యంగా నిలబడి ఎదుర్కోవాలని చదువుని కష్టపడకుండా ఇష్టపడి చదవాలని మంచి నడవడికతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునివ్వడం జరిగినది. అనంతరం పిఆర్ఆర్ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కలిసిమెలిసి చదువుతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలని క్రీడలతో కూడా మంచి భవిష్యత్తు ఉంటుందని పిలుపునివ్వడం జరిగినది. అనంతరం ముఖ్యఅతిథికి సన్మాన కార్యక్రమం చేయడం జరిగినది. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం వరకు ఆటపాటలతో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలకడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు కళాశాల అధ్యాపక బృందం అధ్యాపకేత్ర బృందం పాల్గొనడం జరిగినది.

## వర్షాల మధ్య కలెక్టర్ పర్యటన

**బాపట్ల అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ గురువారం జె.పంగులూరు, మార్టూరు మండలాల్లో విస్తృతంగా పర్యటించి, స్థానిక చెరువులు, తాగునీటి నిల్వలను పరిశీలించారు. జె.పంగులూరు మండలం రామకూరు చెరువు, మార్టూరు తాగునీటి చెరువులు కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలన చేసినట్లు అధికారులు తెలిపారు.కలెక్టర్ ఎన్.ఎస్.పి. కాలువ ద్వారా ప్రవహించే నీటితో అన్ని చెరువులను పూర్తిగా నింపాలని ఆదేశించారు. అద్దంకి నియోజకవర్గంలోని 40 చెరువులలో 10 చెరువులు 70 శాతం నిండాయని, మిగిలినవి తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. చెరువులను నింపే బాధ్యత పూర్తిగా జల వనరుల శాఖ అధికారులకే కాకుండా, తహసిల్దార్లు కూడా తమ మండల పరిధిలో ఈ పని పర్యవేక్షించాలి అని తెలిపారు.చెరువులకు నీరు వెళ్లే మార్గాలు, బయటకు ఓవర్‌ఫ్లో మార్గాలు శుభ్రంగా ఉంచాలన్నారు. బలహీనంగా ఉన్న చెరువు కట్టలను బలోపేతం చేయడం, చిన్న చెట్లను తొలగించడం, వర్షాకాలంలో చెరువు కట్టలకు గండ్లు పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం వంటి సూచనలను కలెక్టర్ ఇచ్చారు. ప్రతి చెరువును ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు. ఎక్కడైనా చెరువులకు సమస్య ఎదురైనా, కమాండ్ కంట్రోల్ రూమ్ కు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.కలెక్టర్ పర్యటనలో చీరాల ఆర్డీవో టి. చంద్రశేఖర్, తహసిల్దార్లు, జల వనరుల శాఖ ఇంజినీర్లు తదితరులు కూడా పాల్గొన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో పర్యవేక్షణ జరగాలని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు.



## డీపీవో పనితీరును పరిశీలించిన జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచనలు



**బాపట్ల అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా పోలీస్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిపాలన విభాగంలోని ఏ బీ పీ సెక్షన్లు, డీపీవో స్టోర్, మెసేజ్ సిస్టం రూమ్, సర్వీస్ బుక్ రూమ్, రికార్డు రూమ్ లను పరిశీలించి, ఆయా విభాగాల పనితీరును వివరంగా తెలుసుకున్నారు.ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, డీపీవోలో విధులు నిర్వర్తించే ప్రతి అధికారి, సిబ్బంది తమ పనులను సక్రమంగా, సమర్థవంతంగా చేయాలి. అన్ని ఫైల్స్ సకాలంలో పూర్తి చేయాలి. పెండింగ్ ఫైల్స్ ఉండకూడదు అని సూచించారు. రికార్డ్స్ క్రమపద్ధతిలో ఉండేలా చూసుకోవాలని, ఎస్సీ.ఆర్.బి, ఎన్.సి.ఆర్.బి , హ్యూమన్ రైట్స్, ఎస్సీ.ఎస్టీ, మహిళా కమిషన్ మరియు ఇతర కమిషన్ల నుండి వచ్చే పిర్యాదులకు నిర్ణీత సమయంలో సమాధానాలు పంపాలని ఆదేశించారు.అలాగే, విధులలో సమయపాలన పాటించకపోతే లేదా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది తమ తమ సెక్షన్లలో సమర్థతతో పనిచేయాలని, సూపరింటెంట్లు తరచూ తనిఖీలు చేయాలని సూచించారు.ఈ తనిఖీలో ఎస్పీ వెంట ఏవో శ్రీనివాసరావు, ఎస్బి సీఐ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి అయిదుగురు జూదరుల అరెస్టు




**అక్టోబర్ 23 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని మోడంపల్లి హరిజనవాడ ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్నారు అన్న విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు టూ టౌన్ పోలీసులు తమ సిబ్బందితో సదరు స్థావరంపై దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 6,390 రూపాయలు స్వాధీనం చేసుకొని జూదరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని టూటౌన్ సీఐ సదాశివయ్య తెలియజేశారు.

## కుడేరు ప్రణయ్ రెడ్డి యూత్ ఆధ్వర్యం లో 41 వ పుట్టినరోజు జరుపుకున్న అమిద్యాల రాజేష్



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ మండలం అమిద్యాల గ్రామం వైసీపీ నాయకుడు అమిద్యాల రాజేష్ 41 వ జన్మదిన వేడుకలు యువనేత శ్రీ ప్రణయ్ రెడ్డి కుడేరు యూత్ ఆధ్వర్యంలో, ఘనంగా జరుపుకోవడం జరిగాయి.ఈ కార్యక్రమం లో కుడేరు మండలం ప్రణయ్ రెడ్డి యూత్ పాల్గొన్నారు.

## మద్యం దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి, అక్టోబర్ 22,ప్రజాజ్యోతి న్యూస్** గురువారం తాళ్లపూడిలో గల మద్యం దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ముప్పిడి. వెంకటేశ్వరరావు మద్యం సరైన ధరలకు అమ్ముతున్నారా లేదా అని షాపు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం షాపు లోపల మద్యం సీసాలను తనిఖీ చేశారు. వాటిపై క్యూఆర్ కోడ్ ఉందా లేదా స్వయంగా తన మొబైల్లో స్కాన్ చేసి చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు వైసిపి నకిలీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలను హరించి వేసిందని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు నాణ్యమైన బ్రాండ్లను అందించడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ప్రతి సీసా పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని స్కాన్ చేస్తే నాణ్యమైన మద్యమో కాదో అనేది తెలుస్తుందని అన్నారు. అంతేకాకుండా ధర కూడా తెలుస్తుందిని అన్నారు. గత ప్రభుత్వంలో నగదు తీసుకుని మద్యం అమ్మేవారిని సాయంత్రానికల్లా తాడేపల్లి వైసిపి క్యాంప్ ఆఫీస్ కు మద్యం నగదు చేరుకునేవని అన్నారు. గత ప్రభుత్వంలో అక్రమ మద్యం అమ్మకాలపై కోట్లాది రూపాయలు దోచుకున్న నాయకులు నేడు కేసుల్లో ఇరుక్కుంటున్నారని అన్నారు. మద్యం కొనుగోలు చేసే వినియోగదారుడు తప్పకుండా స్కాన్ చేసి మద్యం కొనుగోలు చేయాలని తెలిపారు

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా "రచ్చబండ కోటి సంతకాల సేకరణ




' ఉద్యమం ప్రారంభం బుట్టా రేణుక
ఎమ్మిగనూరు నియోజకవర్గం లో నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో రచ్చబండ – కోటి సంతకాల కార్యక్రమం ప్రారంభం

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 23:(ప్రజా జ్యోతి):** పట్టణంలోని శిల్పా ఎస్టేట్ వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకుడు బుట్టా శివ నీలకంఠ, ఆధ్వర్యంలో ప్రజా హక్కులను కాపాడే ఉద్యమంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "రచ్చబండ కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం భాగంగా, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఈ రోజు ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలోని వైద్య విద్యా రంగం ప్రైవేట్ బంధువుల హస్తగతం కానీయాలన్న ఉద్దేశ్యంతో ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పి.పి.పి. విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించి, లాభదాయక రంగంగా మార్చేయత్నం చేస్తోంది.ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి 20192024 మధ్యకాలంలో రూ. 8,000 కోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, వైద్య విద్య, వైద్యం గ్రామీణ ప్రాంతాలకు చేరేలా ప్రణాళికలు అమలు చేశారు. ఆయన హయాంలో ఏడు కళాశాలలు పూర్తి కాగా, మరిన్ని ఐదు కళాశాలలు పూర్తయి ప్రారంభ దశకు సిద్ధంగా ఉన్నప్పుడు, ఎన్నికల నియమావళి కారణంగా ప్రారంభం కాలేకపోయాయి. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ ఆస్తులను ప్రైవేటు చేతుల్లోకి బదిలీ చేయడానికి ప్రణాళికలు రూపొందించడం ప్రజల వైద్య హక్కులపై దాడిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిగణిస్తోంది .ప్రతి నాయకుడి విజన్ అంటే ప్రజలకు మేలు చేయడం అని వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి విజన్ ప్రజల ఆరోగ్య హక్కు, వైద్య విద్య అందరికీ చేరడం కానీ నేడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా ఆస్తులను బినామీల చేతుల్లోకి ఇవ్వడం విజన్ కాదు అది దోపిడీ,ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పి.పి.పి. మోడల్ పేరుతో ప్రైవేట్ చేసేయడం అంటే పేదల వైద్య విద్యను, వైద్య సేవలను దూరం చేయడం, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ కుట్రలకు అడ్డుకట్ట వేస్తుంది, రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాలను సేకరించి, గవర్నర్‌కు సమర్పించి ప్రజా హక్కుల కోసం పోరాడతాం.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద వర్గాలకు వైద్య విద్య చేరే మార్గం వైయస్ జగన్ గారు తెరిచారు, ఆ తలుపును మూసేయడం చంద్రబాబు ప్రభుత్వానికి తగదు, పీపీపీ పద్ధతిలో ప్రైవేట్ కంపెనీలకు బాధ్యతలు ఇవ్వడం అంటే ప్రభుత్వం వైద్యం మీద తన బాధ్యతను వదిలించుకోవడమే, ప్రజల ఆరోగ్యం లాభార్జనకు కాదు, సేవకు సంబంధించినది." ఎమ్మిగనూరు నియోజకవర్గం మొత్తంలో 60,000 సంతకాలు సేకరించాలనే లక్ష్యాన్ని ప్రతి గ్రామం, ప్రతి మండలం, ప్రతి వార్డులో పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల వల్ల యువతకు లభించే అవకాశాలు, వైద్య సదుపాయాలు, ఉపాధి అవకాశాలు గురించి అవగాహన కల్పించాలి." ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను కార్పొరేట్ లాభాల దిశగా నడిపిస్తే, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల వైపు నిలబడి ప్రజా హక్కులను కాపాడుతుంది, "సేకరించిన సంతకాలను జిల్లా కేంద్రానికి, అక్కడి నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పంపి, చివరగా వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్‌కు సమర్పించనున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వ కళాశాలలను రక్షిద్దాం ప్రజా వైద్య హక్కులను కాపాడుదాం అనే నినాదాలతో గట్టిగా నినదించారు. "రచ్చబండ కోటి సంతకాల సేకరణ" కేవలం సంతకాల కార్యక్రమం మాత్రమే కాదు ఇది ప్రజా చైతన్య జాగృతి యాత్ర. ఈ ఉద్యమం ద్వారా ప్రభుత్వం పేదల హక్కులను హరిస్తే, ప్రజలే తిరిగి తమ స్వరాన్ని వినిపిస్తారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశ్వసిస్తోంది. విద్య, వైద్యం లాభం కోసం కాదు సేవ కోసం అనే తత్త్వంతో ఈ ప్రజా పోరాటం కొనసాగుతుంది, ప్రతి మండల ప్రధాన కేంద్రంలో రచ్చబండ సంతకాల కౌంటర్లు, ప్రచార వాహనాలు, బ్యానర్లు, జనజాగృతి బృందాలు ఏర్పాటు చేయాలని బుట్టా రేణుక సూచించారు. ప్రజలందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు కె. ఆర్ మురహరి రెడ్డి, మండల కన్వీనర్ బి. ఆర్ బసిరెడ్డి ,గోనెగండ్ల మండల కన్వీనర్ కె. వి కృష్ణ రెడ్డి,మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ , ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప , రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి రాజారత్నం, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన బిజెపి నాయకులు దేశాయ్ గురు రాజారావు

**నందవరం అక్టోబర్ 23(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో నందవరం వంకగడ్డ కాలనీ లోని భారతీయ జనతా పార్టి మైనారిటి కార్యకర్త నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన దేశాయ్ నెట్వర్క్ అదినేత మరియు బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు మన వంకగడ్డ మినల్ల లాగా ప్రతి యువత స్వయం శక్తితో ఎదగాలని అలాగే ప్రతి ఒక్కరికి భగవంతుడు కష్టపడి స్వశక్తితో జీవించడానికి అవకాశం కల్పిస్తాడనీ అది ప్రయతించక యువతలో చాలమంది ప్రభుత్వ పథకాలకు, ప్రభుత్వం ఇచ్చే రాయితీలకు మరియు ప్రభుత్వ ఉద్యోగాలకోసం తమ సమయాన్ని వృధా చేసుకోవడమే కాకుండా, ప్రభుత్వం యువతకు ఏమిచెయ్యలేదు అని భాదపడుచుంటారు. కానీ యువతకి శ్వశక్తితో కష్టపడి జీవితంలో అభివృద్ధి చెందే అవకాశం ఉండికూడా ప్రభుత్వ నిధులను ఉపయోగించుకోవడం వలన మన ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లే అవకాశం వుంది. కాబట్టి ప్రభుత్వ ఖజానాను దుర్వినియాగం కానివ్వకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిమీద ఉంది కాబట్టి అందరికి ప్రభుత్వ ఉద్యోగాలు రావటం అసాధ్యమని వీలైనంతవరకు స్వయంకృషితోనే యువత ఎదగడానికి ప్రయత్నించి మన రాష్ట్ర అభివ్రిద్దికి యువత తమవంతు బాధ్యతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు మరియు ఎల్ ఎల్ సి కాలవ చైర్మన్ రామన్న గౌడు, నందవరం మండల బిజెపి నాయకులు కె శివ, బిజెపి మైనారిటి నాయకులు సుభాన్ బాష, అబ్దుల్, స్కూలు చైర్మన్ పి శివ, ఎల్ఎల్సి కాలవ వైస్ చెర్మన్ చాకలి హనుమన్న, బిజెపి ఎస్సీ కాలనీ నాయకుడు దానియల్, అక్బర్, మినల్గా, షబ్బీర్, గని, సిద్దార్థ్, అలాగే నందవరం మండల సొషల్ మీడియా కన్వినర్ దండు వీరేష్ పాల్గొన్నారు.



# జిన్నూరు కృష్ణ రైస్ మిల్, రైతు సేవా కేంద్రం ఆకస్మిక తనిఖీ

ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కొరకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి అధికారులకు ఆదేశాలు
జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**పోడూరు, అక్టోబర్ 23,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జి పోడూరు మండలంలోని జిన్నూరులో కృష్ణ రైస్ మిల్లును, రైతు సేవ కేంద్రంను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులో గోనె సంచులు నాణ్యతను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ 2025-26 రైతులు నుండి కొనుగోలు చేసే ధాన్యం కొనుగోలు రైస్ మిల్లర్స్ సప్లై చేసే గోనె సంచులు డామేజీలు లేకుండా నాణ్యతతో ఉండాలన్నారు. రైతు సేవా కేంద్రాలకు గోనె సంచులు పంపేందుకు సిద్ధం చేయాలని రైస్ మిల్లర్స్ ప్రతినిధులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిన్నూరు రైతు సేవ కేంద్రం ను సందర్శించారు. అగ్రికల్చర్ సిబ్బందికి, వి ఏ లు కు పలు సూచనలు జారీ చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు సంబంధించిన సమాచార వివరాలను డిస్ప్లే బోర్డుల ద్వారా ప్రదర్శించాలన్నారు. తేమ శాతం తెలిపే మీటర్లను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ఏర్పాట్లకు పటిష్ట ఏర్పాటు చేయాలని అన్నారు. ప్యాడి, ఆక్వాకల్చర్, హార్టికల్చర్, బంజర భూములు, ఈ క్రాప్ ఎలా నమోదు చేయాలి తదితర వివరాలను విఏ లకు, అగ్రికల్చర్ సిబ్బందికి ఆయన వివరించారు. అనంతరం పోడూరు తహసిల్దార్ కార్యాలయంను సందర్శించారు. మండలంలోని పి జి ఆర్ ఎస్ పిటీషన్లు పరిష్కారం పై . తహసిల్దార్, వీఆర్వోలతో సమీక్షించారు. పి జి ఆర్ ఎస్ పిటీషన్లు పరిష్కరించడంలో తీసుకునే చర్యలు పై దిశ నిర్దేశములను చేశారు. ఫిర్యాదుదారునితో స్వయంగా మాట్లాడి క్వాలిటీతో పరిష్కార చర్యలు. తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంలో తహసిల్దార్, ఎం.ఎస్ పాజిల్, మండల వ్యవసాయ శాఖ అధికారి విశ్వేశ్వరరావు, ఆర్ఐ, వీఆర్వోలు, తదితరులు ఉన్నారు.



## ప్రమాదవశాత్తు మృతి చెందిన యువకుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**తాళ్లపూడి, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామానికి చెందిన మండిగ.తరుణ్ ప్రమాదవశాత్తు ఇటీవల మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న కొవ్వూరునియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి. వెంకటేశ్వరరావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు.చేతికి అంది వచ్చిన కుమారుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఎమ్మెల్యే వెంట సొసైటీ అధ్యక్షులు నామా. వెంకట సుబ్బారావు (కొండబాబు), ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల. శ్రీరామ్, సిద్ధన .రాధాకృష్ణ, తిరుమల. శెట్టి సత్యనారాయణ, కూచిపూడి. గణపతి పరామర్శించిన వారిలో ఉన్నారు

## ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు



**నందవరం అక్టోబర్ 23(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని ముగతి గ్రామంలో మంత్రాలయం సర్కిల్ లో సిని నటుడు ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు గురువారం రాత్రి అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ప్రభాస్ పేరుతో తయారు చేసిన భారీ కేక్ ను అభిమానుల సమక్షంలో కట్ చేసి,బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అలాగే నిలువెత్తు ప్రభాస్ చిత్రం తో బ్యానర్ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ అనిల్, ఆనందం, రామాంజి,సునీల్,హనుమంతు,ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నాయకుడు శివారెడ్డి గౌడ్ ని పరామర్శించిన బుట్టా రేణుక



**ఎమ్మిగనూరు, అక్టోబర్ 23:(ప్రజా జ్యోతి):** పట్టణంలోని శిల్పా ఎస్టేట్‌లో నివసిస్తున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్ ని పరామర్శించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ. శివారెడ్డి గౌడ్ గారికి చేతికి ఫ్రాక్చర్ అయిన విషయం తెలుసుకున్న బుట్టా రేణుక , ఆయనను ఆత్మీయంగా పరామర్శించి ఫ్రాక్చర్ ఎలా జరిగిందని, ప్రస్తుతం అందిస్తున్న వైద్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన విధంగా విశ్రాంతి తీసుకోవాలని సూచిస్తూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి , మునిసిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ ,పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బి. బసిరెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు నాయక్ యండి షరీఫ్, జిల్లా సోషల్ మీడియా సభ్యులు కదిరికోట రాజ్ కుమార్ , సోషల్ మీడియా సభ్యులు జశ్వంత్ గ తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలి లో ఘనంగా రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు....

కేక్ కట్ చేస్తున్న ప్రభాస్ అభిమానులు..



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి లో రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపిన అభిమానులు తెలుగు సినిమాను ప్రపంచానికి పరిచయం చేసిన మొగల్తూరు ముద్దుబిడ్డ రెబల్ స్టార్ ప్రభాస్ 46వ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం తుగ్గలిలో జన్మదిన వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు.ప్రభాస్ అభిమానులు ఉత్సాహంగా అంగరంగ వైభవంగా సంబరాలు చేసుకొని అనంతరం కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ ప్రభాస్ సినిమా ఇండిస్టీకి వచ్చి ఇప్పటివరకు 23 సినిమాల్లో నటించారని ప్రజలకు కరోనా సమయంలో, ఆపదల సమయంలో కానీ ఏ సమస్య వచ్చినా విరాళాలు ఇచ్చేందుకు ముందు వరుసలో ప్రభాస్ ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్,శ్రీకాంత్,వంశీ, సూరి,ధను,కంబగిరి,నవీన్, లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com